ఈనాడు
జనగామ
ఆదివారం ఆగస్టు 30, 2026

ఇంటర్ విద్యార్థులకు
ఏకరూప దుస్తులు

కొడకండ్ల, న్యూస్‌టుడే: రాష్ట్రప్రభుత్వం ఇప్పటివరకు కేవలం పాఠశాల విద్యార్థులకే అందించిన ఏకరూప దుస్తులు ప్రభుత్వ కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న ఇంటర్మీడియట్ విద్యార్థులకు సైతం అందించనుంది. దీంతో జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, ఆదర్శ, కస్తూర్బా, గురుకుల పాఠశాలల్లోని 4,638 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరనుంది. ఇంటర్ విద్యార్థుల కోసం ఇప్పటికే వస్త్రం ఏజెన్సీలకు అందించి కుట్టిస్తున్నందున సెప్టెంబరు చివరి నాటికి ఏకరూప దుస్తులందించే అవకాశముందని అధికారులు వివరించారు.

కళాశాలలకు అందిన విద్యార్థుల బ్యాగులు

కిట్‌లో భాగంగా..: ప్రభుత్వ జూనియర్ కళాశాలలను మెరుగుపరిచేందుకు సర్కారు చేపట్టిన పలు చర్యల్లో భాగంగా ముందుగా విద్యార్థులకు విద్యాకిట్లు అందించనున్నట్లు తెలిపారు. కళాశాలల్లో అల్పాహారం, మధ్యాహ్న భోజనం ప్రవేశ పెట్టనున్నట్లు ప్రకటించినప్పటికీ అమలు చేయకపోవడంతో నిరుత్సాహ పడిన విద్యార్థులకు విద్యాసంవత్సరం ప్రారంభంలోనే పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలందించింది. విద్యాకిట్‌లో భాగంగా కళాశాలలకు బ్యాగులు, బూట్లు పంపడంతో విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇంటర్ విద్య విషయంలో ప్రభుత్వం విద్యార్థులకు నీట్, ఎప్‌సెట్, జేఈఈ వంటి పోటీ పరీక్షలకు శిక్షణనిచ్చేందుకు పలు శిక్షణ సంస్థలతో ఒప్పందం చేసుకుని సిద్ధమవుతోంది. ఇలాంటి ప్రయోజనాలతో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న పేద, మధ్య తరగతి విద్యార్థుల తల్లిదండ్రులపై ఆర్థిక భారం తగ్గనుండటంతో వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రయోజనాలతో కళాశాలల్లో ప్రవేశాల సంఖ్య మరింత మెరుగుపడుతుందని అధ్యాపకులు అభిప్రాయపడుతున్నారు. ప్రవేశ గడువు పొడిగించినందున జిల్లాలో నేటికీ ఇంటర్ ప్రవేశాలు కొనసాగుతున్నట్లు అధికారులు వివరించారు.

విద్యార్థులకు ఉపయోగకరం..: జితేందర్, జిల్లా ఇంటర్ విద్యాధికారి

జిల్లాలో ఇంటర్ విద్యలో అధికశాతం పేద, మధ్య తరగతుల విద్యార్థులున్నందున వారికి ప్రభుత్వం అందిస్తున్న పలు ప్రయోజనాలు ప్రోత్సాహాన్ని అందిస్తాయి. ఇప్పటివరకు జిల్లాలోని అన్ని కళాశాలలకు రాత పుస్తకాలు పూర్తిస్థాయిలో పంపిణీ జరుగగా, బ్యాగులు, బూట్లు ఏజెన్సీల ద్వారా కళాశాలలకు అందాయి.

సాగునీటి కోసం రైతుల అవస్థలు

ఎల్‌నినో ప్రభావంతో లోటు వర్షపాతంతో రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. అడపాదడపా వర్షాలు కురవడంతో ఇటీవలే రైతులు వరి పంట సాగు చేశారు. ప్రస్తుతం జలం అందక పొలాలు నెర్రెలు బారుతున్నాయి. గుగ్గు గుపహాడ్‌కు చెందిన ఓ రైతు రెండు బోర్ల వ్యవసాయ భూమిని కౌలుకు తీసుకుని మూడు ఎకరాలు వరి సాగు చేస్తున్నారు. వరి మళ్లకు నీళ్లు సరిపోకపోవడంతో నాలుగు రోజులకు ఒకసారి పైపును ఇలా రహదారిపై తరలిస్తూ పంట పొలాలకు నీరు అందిస్తున్నారు. – న్యూస్‌టుడే, తరిగొప్పుల

శిథిల భవనం.. వసతులు శూన్యం

జనగామ టౌన్, న్యూస్‌టుడే: జనగామ జనరల్ ఆసుపత్రి.. జిల్లా ప్రజల వైద్య సేవలకు పెద్ద దిక్కు. వైద్య కళాశాలకు అనుబంధంగా మారి డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ పరిధిలో చేరినా ఆసుపత్రి అభివృద్ధి మాత్రం అడుగు కూడా ముందుకు పడటం లేదు. జనరల్ ఆసుపత్రి స్థాయిలో ప్రొఫెసర్ స్థాయి వైద్య నిపుణులు అందుబాటులోకి వచ్చినా.. చాలీచాలని భవనంలో మౌలిక వసతులు ఏర్పాటు చేయలేకపోవడంతో.. రోజూ ఆసుపత్రికి వచ్చే వందలాది మంది రోగులు, వారి తరుపున సహాయకులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.


ఆసుపత్రి పైభాగంలో పెచ్చులూడుతున్న దృశ్యం

దశాబ్దాల కిందట నిర్మాణం..

ఈ ఆసుపత్రి గతంలో ఏరియా వైద్యశాలగా ఉన్నప్పుడు సుమారు మూడు దశాబ్దాల కిందట నిర్మించారు. ప్రస్తుతం శిథిలావస్థకు చేరుతోంది. ప్రతి రోజూ ఓపీలో చూయించుకోవడానికి వందల సంఖ్యలో రోగులు వస్తుంటారు. వంద మందికి పైగా ఇన్‌పేషెంట్లు చికిత్సలు పొందుతున్నారు. ఆసుపత్రి ఎదుట కనీసం పార్కింగ్ సౌకర్యమూ లేదు. ఆసుపత్రిలో తాగునీటి వసతి మెరుగ్గా లేదు. పాత కాలం నాడు ఏర్పాటు చేసిన కూలర్లు పని చేయకుండా ఉన్నాయి. ఆసుపత్రి భవనం పైఅంతస్థుల్లో కొన్ని ప్రాంతాల్లో పెచ్చులూడుతున్నాయి. అన్ని విభాగాల్లో శస్త్ర చికిత్సల గదులు ఏర్పాటు కావాల్సి ఉంది. వైద్య విద్యార్థులకు ప్రాక్టికల్ బోధనకు గదులు అవసరమయ్యాయి. పూర్తిస్థాయిలో క్యాంటీన్ లేదు.

దృష్టి సారిస్తేనే మేలు..

జనగామలో జిల్లా ఉన్నతాధికారులు, డీఎంఈ వైద్యాధికారులు కొత్తగా జనరల్ ఆసుపత్రి భవన నిర్మాణం కోసం అనువైన స్థలం ఎంపిక చేసి పూర్తిస్థాయిలో ఆసుపత్రి భవనం నిర్మించాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు. వైద్య కళాశాలకు అనుబంధంగా స్పెషాలిటీ వైద్యులు ఉన్నా ఆసుపత్రి భవనం చాలకపోవడంతో ఇక్కడ ఇంకా పూర్తి స్థాయిలో శస్త్రచికిత్సలు జరగడం లేదు. కార్డియాలజీ వంటి విభాగం ఇంకా అందుబాటులోకి రాలేదు. దీంతో అత్యవసర వైద్యానికి వరంగల్, హైదరాబాద్ ఉన్నత శ్రేణి ఆసుపత్రులకు రోగులను పంపించడంతో జిల్లా ప్రజలు జనరల్ ఆసుపత్రి సేవలు పూర్తిస్థాయిలో అందుకోలేకపోతున్నారు.

జనరల్ ఆసుపత్రి వివరాలు.. • పడకలు : 135 • రోజూ ఓపీలో రోగుల సంఖ్య : 700 • ఇన్‌పేషెంట్ల సంఖ్య : 100

కష్టాల్లో కుటుంబం

• అచేతనావస్థలో ఇంటిపెద్ద.. ఆదుకోవాలని వేడుకోలు

మానవీయం

నర్సంపేట, చెన్నారావుపేట, న్యూస్‌టుడే: అతడో సగటు మధ్య తరగతి చిరుద్యోగి. అరకొర వేతనంతో భార్యా, ఇద్దరు పిల్లలను పోషిస్తూ.. ఉన్నంతలో ఆనందంగా ఉండేవారు. ఒకరోజు హనుమకొండకు వెళ్లి వస్తుండగా. . జరిగిన ప్రమాదం ఆ కుటుంబాన్ని విషాదంలోకి నెట్టింది. చెన్నారావుపేట మండలం పాత ముగ్దుంపురంలో చోటుచేసుకున్న హృదయ విషాదకర ఘటన వివరాలిలా ఉన్నాయి. పాత ముగ్దుంపురం గ్రామానికి చెందిన కొండపర్తి కృష్ణ మోహన్ చెన్నారావుపేట మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేసేవారు. 2024 డిసెంబరులో అదే పాఠశాలలో పనిచేసే సహ ఉపాధ్యాయుడితో కలిసి పని నిమిత్తం ద్విచక్ర వాహనంపై హనుమకొండకు వెళ్లారు. తిరిగి ఇంటికి వస్తుండగా.. మార్గంమధ్యలో దుగ్గొండి మండలం గిర్నిబావి శివారులో ఓ కారు వెనుక నుంచి ఢీ కొట్టడంతో తోటి ఉపాధ్యాయుడు దుర్మరణం చెందగా.. ఆ ప్రమాదంలో కృష్ణమోహన్‌కు కాలు విరిగింది. అప్పటి నుంచి కృష్ణమోహన్ మంచానికే పరిమితమయ్యాడు. చికిత్స నిమిత్తం ఇప్పటి వరకు రూ.10 లక్షలు ఖర్చు పెట్టామని, మరో రెండు సార్లు కాలుకు శస్త్ర చికిత్స (ఆపరేషన్) చేయాలని అందుకు సుమారు రూ.8 లక్షలు అవుతాయని వైద్యులు చెప్పారని అతడి భార్య దివ్య వాపోయారు. ఇప్పటికే చాలా అప్పు చేశామని.. చేతిలో చిల్లిగవ్వ లేదని, ఆపరేషన్ చేయించడం ఎలాగో తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఔషధాలకు రోజుకు రూ.10 వేలు అవుతున్నాయని వారానికోసారి గుండె, కిడ్నీ, లివర్, సీఆర్‌పీ పరీక్షలు చేయించడం ఇబ్బంది అవుతోందని.. దయార్ద్ర హృదయులు స్పందించి భర్త శస్త్ర చికిత్సకు సాయమందించాలని వేడుకుంటున్నారు. రెండేళ్లుగా మంచానికే పరిమితమైన భర్తకు సేవలు చేసేందుకు ఇంట్లోనే ఉండటం వల్ల తాను కూడా ఉద్యోగానికి వెళ్లలేకపోతున్నానని, ఎలాంటి ఆస్తులు లేకపోవడంతో పిల్లల చదువులు(బాబు 9వ తరగతి, పాప 8వ తరగతి), భర్త వైద్య ఖర్చులకు చాలా అవస్థలు పడుతున్నట్లు కన్నీటి పర్యంతమయ్యారు.

ఇంట్లో చికిత్స పొందుతున్న కృష్ణమోహన్‌తో భార్య దివ్య

ఏసీలు దొంగలపాలు.. కట్టడం నిర్లక్ష్యం పాలు

జనగామ, న్యూస్‌టుడే: ఒక వైపు వివిధ ప్రజోపయోగ అవసరాలకు ప్రభుత్వ స్థలాలు, భవనాల కొరత వెంటాడుతోంది. మరోవైపు పెద్ద ఎత్తున ప్రజాధనంతో నిర్మించిన విలువైన భవనాలు, స్థలాలు నిర్లక్ష్యపు నీడలో మగ్గుతున్నాయి. ఏదైనా వాడకపోతే.. పనికి రాకుండా పోతుందనే ప్రాథమిక సూత్రాన్ని అధికార యంత్రాంగం విస్మరిస్తోంది. విద్య, వైద్య రంగాల అభివృద్ధికి వేదికగా నిలుస్తోన్న చంపక్‌హిల్స్‌లో విశాలమైన ఆవరణతో, నిర్మించిన విలువైన ఓ భవనం ఐదేళ్లుగా నిరుపయోగంగా ఉంది. ఇప్పటికే ఆ భవనంలోని విలువైన శీతలీకరణ ఏసీ పరికరాలు దొంగలపాలైనా పట్టింపు కరవైంది.

సుమారు రూ.2 కోట్ల వ్యయంతో..

పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం 2016లో రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ యోజన పథకాన్ని ప్రారంభించింది. గ్రామ పంచాయతీ పాలకులు, అధికారుల నుంచి జిల్లా స్థాయి వరకు అధికారులకు అవసరమైన శిక్షణ కార్యక్రమాలను నిర్వహించేందుకు 2017-18లో జిల్లా పంచాయతీ రిసోర్సు కేంద్రం(డీపీఆర్సీ)మంజూరైంది. సుమారు రూ.2 కోట్ల అంచనా వ్యయంతో చంపక్‌హిల్స్‌లోని పౌరసరఫరా శాఖ మండల గోదాముకు వెనుక విశాలమైన స్థలంలో 2020లో నిర్మాణం పూర్తయ్యింది. మూడువేల చ.అడుగుల విస్తీర్ణం కలిగిన భవనంలో విశాలమైన సమావేశ మందిరం, ఆడిటోరియం శిక్షణార్థులకు ఉపయోగపడే రీతిలో నిర్మించారు. 16 శీతలీకరణ పరికరాలను ఏర్పాటు చేశారు. ఇప్పటికే అవి దొంగలపాలయ్యాయి. ఈ విషయాన్ని ఏ అధికారి పట్టించుకోలేదు. జిల్లా పరిషత్తుకు సొంత స్థలం, భవనం లేని పరిస్థితుల్లో దీన్ని పరిశీలించాలని గతంలో 'జడ్పీ కార్యాలయానికి భవనమేది' శీర్షికన 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. విలువైన భవనాన్ని వినియోగంలోకి తెచ్చేందుకు అధికారులు, జడ్పీ పాలకవర్గం ఎలాంటి ప్రయత్నం చేయలేదు. పట్టణానికి దూరంగా ఉందనే కారణంతో అధికారులు, ప్రజాప్రతినిధులు వెనకడుగు వేశారు.

నిరుపయోగంగా డీపీఆర్సీ భవనం

ఎన్నో అవసరాలు..

జిల్లాకు అడ్వాన్స్‌డ్ టెక్నికల్ సెంటర్ మంజూరైంది. ఐటీఐ లేదు. ఈ భవనం పక్కనే కేటాయించిన ఐదెకరాల స్థలంలో నిర్మాణం పనులు ప్రారంభం కావాల్సి ఉంది. అంతవరకు ఈ భవనాన్ని వినియోగించుకోవచ్చు. కేంద్రియ విద్యాలయానికి ప్రతిపాదనలు పంపించారు. ఇటీవల కేంద్రీకృత వంటశాల కోసం అనేక ప్రదేశాలను పరిశీలించారు. ఈ భవనం ఉన్నట్లు అధికారులకు కనీస సమాచారం లేకపోవడంతో దీనిపై దృష్టిపెట్టలేదు. పెద్ద ఎత్తున శిక్షణ, ఇతర సమావేశాల కోసం కలెక్టరేట్లోని ప్రధాన సమావేశ మందిరమే ఆధారంగా ఉంది. ఒకేసారి ఎక్కువ కార్యక్రమాలున్నప్పుడు ప్రత్యామ్నాయ భవనం లేక ఇబ్బందులు తప్పడం లేదు. ఈ అంశంపై కలెక్టర్ దృష్టి సారిస్తే భవనం ఉపయోగంలోకి వస్తుంది.

ధ్యాన్‌చంద్ యువతకు స్ఫూర్తిదాత

జనగామ, న్యూస్‌టుడే: హాకీ మాంత్రికుడిగా పేరు ప్రఖ్యాతి గడించిన మేజర్ ధ్యాన్‌చందర్ దేశ క్రీడా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన గొప్ప క్రీడాకారుడని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కొనియాడారు. జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో ధ్యాన్‌చంద్ జయంతి, జాతీయ క్రీడాదినోత్సవ కార్యక్రమాన్ని కలెక్టరేట్లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి వెలిగించి ఆయన సాధించిన విజయాలను గుర్తు చేసి నివాళులర్పించారు. ఆయన క్రీడాస్ఫూర్తిని కొనసాగిస్తామని వివిధ వర్గాలతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. అదనపు కలెక్టర్ బెన్షాలోమ్, యువజన క్రీడల అధికారి ఎన్.ఎల్.నర్సింహారావు, ఏవో రవికిరణ్, క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు.

ధ్యాన్‌చంద్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్

నమ్మించి దోచేస్తారు

● పెట్టుబడుల పేరిట సైబర్ మోసాలు

వరంగల్‌క్రైం, న్యూస్‌టుడే: సైబర్ నేరగాళ్లు కొత్త కొత్త పద్ధతుల్లో మోసాలకు పాల్పడుతుంటారు. తక్కువ పెట్టుబడి పెడితే మీకు రెట్టింపు వస్తుందని నమ్మబలుకుతారు. స్టాక్‌మార్కెట్‌లో వంద పెడితే రెండింతలు వస్తాయని జనం ఆన్‌లైన్ స్టాక్‌మార్కెట్ వ్యాపారం తమ పంట పండిస్తుందని నమ్ముతారు. అలా వందల రూపాయలతో ఆన్‌లైన్ యాప్ నిర్వాహకులు గాలమేసి తర్వాత లక్షలు, కోట్లలో కొల్లగొడుతారు. తాము పెట్టిన పెట్టుబడి, వచ్చిన లాభాలు పోగొట్టుకొని బాధితులు చివరకు పోలీసులను ఆశ్రయిస్తున్నారు. ఈ తరహా మోసాలెన్ని జరిగినా స్టాక్‌మార్కెట్, మల్టీలెవల్ మార్కెటింగ్, పెట్టుబడులు, ఉద్యోగాల ఉచ్చులో పడి జనం మోసపోతునే ఉన్నారు. వరంగల్ కమిషనరేట్‌లో ప్రత్యేకంగా సైబర్ ఠాణాను సైతం ఏర్పాటు చేశారు. సైబర్ నేరం జరిగిన తర్వాత గంటలోపు 1930కు ఫిర్యాదు చేస్తే మంచి ఫలితం ఉంటుందని నిపుణులు సూచిస్తున్నారు.

కేసుల నమోదు ఇలా..

● హనుమకొండ ప్రశాంత్‌నగర్‌కు చెందిన వ్యాపారి ట్రేడింగ్ కోసం ఆన్‌లైన్‌లో పరిశీలిస్తున్న సమయంలో వెబ్‌సైట్లో ట్రేడింగ్‌కు సంబంధించిన ప్రకటన కనిపించింది. దానిని తెరిచి చూడగా వాట్సప్ గ్రూప్‌లో చేరి ట్రేడింగ్ చేయాలని సూచించడంతో గుర్తు తెలియని వ్యక్తుల మాటలు నమ్మి అందులో చేరి దశలవారీగా సుమారు రూ. 21.31 లక్షలు పోగొట్టుకున్నాడు. తర్వాత సైబర్ విభాగం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

● హనుమకొండ బీమారంకు చెందిన వ్యాపారి ఫేస్‌బుక్ ఖాతాల్లో ఎస్‌బీఐ సెక్యూరిటీ పేరుతో ప్రకటన చూశాడు. వెబ్‌సైట్ ద్వారా డబ్బులు పెట్టుబడి పెడితే పెద్ద మొత్తంలో డబ్బులు తిరిగి వస్తాయని నమ్మించారు. దీంతో ఆయన పలువురు వద్ద డబ్బులు తీసుకొని రూ. 80.35లక్షలు వారి ఖాతాల్లోకి ఆన్‌లైన్ ద్వారా మళ్లించాడు. ఎన్ని రోజులైన పెట్టిన డబ్బులు తిరిగి రాకపోవడంతో మోసపోయినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

జిల్లాలో ఇలా..

● సంవత్సరం	● కేసులు	● పోయిన నగదు(రూ.కోట్లు)
2023	1201	35.62
2024	725	21.75
2025	650	22.54
2026	369	14.22

● జనగామ జిల్లాకు చెందిన వ్యక్తి ఏప్రిల్ నెలలో పెట్టుబడుల పేరుతో ఇన్‌స్టాగ్రామ్‌లో వచ్చిన ప్రకటనలు చూసి తక్కువ పెట్టుబడులతో ఎక్కువ లాభం వస్తుందని గుర్తు తెలియని వ్యక్తులు నమ్మించగా దశల వారీగా గుర్తు తెలియని వ్యక్తులు చూపించిన ఖాతాల్లోకి సుమారు రూ. 82.50లక్షల బదిలీ చేశాడు. కొద్ది రోజుల తర్వాత వారి నుంచి సమాధానం లేకపోవడంతో మోసపోయినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

హనుమకొండ బస్టాండులో బస్సుల కోసం ఎదురు చూస్తున్న ప్రయాణికులు

మూడు రోజులు..
రూ.8.62కోట్లు
● ఆర్టీసీకి కలిసొచ్చిన రాఖీ

హనుమకొండ చౌరస్తా, న్యూస్‌టుడే: ప్రజా రవాణా వ్యవస్థ ఆర్టీసీకి రాఖీ పండుగ సందర్భంగా ప్రయాణికుల రద్దీతో భారీగా ఆదాయం కలిసొచ్చింది. ఇతర ప్రాంతాల్లో ఉన్న తమ సోదరులను కలిసి రాఖీ కట్టేందుకు పెద్ద ఎత్తున ప్రయాణాలు జరగడంతో బస్సులు కిటకిటలాడాయి. ఈ నెల 27, 28, 29వ తేదీల్లో మూడు రోజుల పాటు రీజియన్‌లోని 9 డిపోల పరిధిలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఆదాయం వచ్చింది. మూడు రోజుల్లో ఏకంగా రూ.8.62 కోట్ల ఆదాయం సమకూరింది.

15.44లక్షల మంది ప్రయాణికులు: రాఖీ నేపథ్యంలో పండగకి ముందు రెండు రోజులు, పండగ రోజు మొత్తం మూడు రోజుల్లో 12.52 లక్షల కిలోమీటర్లు బస్సులు తిరగగా 15.44 లక్షల మంది రాకపోకలు సాగించారు. ఫలితంగా అనుకున్న మేరకు సంస్థకు ఆదాయం సమకూరింది.

పండగ నేపథ్యంలో ఈ నెల 26 నుంచే బస్టాండ్లలో ప్రయాణికుల రద్దీ కొనసాగింది. ముఖ్యంగా హనుమకొండ ప్రధాన బస్టాండు నుంచి లక్షలాదిగా ప్రయాణికులు రాకపోకలు సాగించారు. 27, 28 తేదీల్లో అధికారులు ప్రయాణికుల రద్దీ ప్రాంతాలను గుర్తించి మరిన్ని అదనపు బస్సులను నడిపిస్తే ఈ ఆదాయం రూ.10 కోట్లకు చేరేదని ప్రయాణికులు చెపుతున్నారు. సరిపడ బస్సులు లేకపోవడం, రద్దీని గుర్తించి బస్సులు నడుపకపోవడంతో వేల సంఖ్యలో ప్రయాణికులు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించారు. రానున్న దసరా పండుగ సందర్భంగానైనా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టి రద్దీకి అనుగుణంగా బస్సులను నడిపిస్తే సంస్థకు భారీ స్థాయిలో ఆదాయం సమకూరే అవకాశం ఉంది.

మూడు రోజుల వివరాలు..

తేదీ	తిరిగిన కి.మీ.	ఆదాయం	ప్రయాణికులు
26	3,91,916	2,28,75,620	4,27,281
27	4,16,861	2,83,14,190	5,16,877
28	4,44,120	3,50,51,838	6,00000
మొత్తం	12,52,897	8,62,41,648	15,44,158

'అవినీతి గురించి భారాస నేతలు మాట్లాడడం హాస్యాస్పదం'

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్, న్యూస్‌టుడే: భారాస నాయకులపైన అనేక అవినీతి, అక్రమాల కేసులు ఉన్నాయి.. వారే అవినీతి గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని.. ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఎద్దేవా చేశారు. స్టేషన్‌ఘన్‌పూర్ పట్టణంలోని దేవాదుల రిజర్వాయర్ తూము గేట్లను శనివారం ఆయన ఎత్తి పంట కాల్వకు నీటిని విడుదల చేశారు. అనంతరం క్యాంపు ఆఫీసులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. భారాస పదేళ్లపాటు అధికారంలో ఉండి తెలంగాణను ఏ రకంగా దోచుకుందో ప్రజలకు తెలుసు అన్నారు. ధరణిని అడ్డుపెట్టుకుని ప్రభుత్వ, అసైన్డ్ భూములను కొల్లగొట్టారని, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు వందల ఎకరాలు కట్టబెట్టి వేల కోట్ల రూపాయల ఆస్తులు కూడబెట్టుకున్నారని ఆరోపించారు. వచ్చే ఆరు నెలల్లో దేవాదుల పనులు నూరు శాతం పూర్తి చేసి పూర్తి ఆయకట్టుకు సాగునీరందిస్తామన్నారు. జీవో 97 రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని చెప్పారు. పాలిటెక్నిక్ విద్యపై దేశవ్యాప్తంగా కొనసాగుతున్న విధానాన్నే తెలంగాణలోనూ అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ తాటికొండ వినయ్‌కుమార్, వైస్ ఛైర్‌పర్సన్ నీల రాజమ్మ, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ జూలుకుంట్ల లావణ్యరెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి బెలిదె వెంకన్న, మండల అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అంబటి కిషన్‌రాజు, నీటిపారుదల ఈఈ ప్రవీణ్‌కుమార్, డీఈ సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

బాలికలు విద్యలో రాణించాలి

జనగామ టౌన్, న్యూస్‌టుడే: వసతి గృహాల్లో ఉండే బాలికలు అప్రమత్తంగా ఉంటూ ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని చదువుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి శంకర శ్రీదేవి సూచించారు. పట్టణంలోని బాలసదన్‌ను ఆమె శనివారం సందర్శించి బాలికలకు అందుతున్న వసతి సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ.. బాలికలు ఆంగ్ల విద్యలో పట్టు సాధించాలన్నారు. అనంతరం పట్టణంలోని సబ్ జైల్‌ను సందర్శించిన న్యాయమూర్తి ఖైదీలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో సబ్ జైల్ సూపరింటెండెంట్ కృష్ణకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న న్యాయమూర్తి శ్రీదేవి

ITI SPOT ADMISSIONS
(ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల ప్రకారం సం॥రమునకు రూ. 16,500/- మాత్రమే. ఈ క్రింది కోర్సులలో ప్రవేశం గలదు. 1) ఫిట్టర్, 2) ఎలక్ట్రానిక్ మెకానిక్ 3) ఎలక్ట్రిషియన్ 4) ప్లంబర్ 5) డీజిల్ మెకానిక్. 6) డ్రాఫ్ట్‌మెన్ సివిల్.
నోట్: COPA (కంప్యూటర్) కోర్సు 1 సం॥కు రూ. 13,200/-లు మాత్రమే.
మిగతా వివరాలకు
మార్కోని ITI, నల్లగొండ
శ్రీ శారద ITI, మిర్యాలగూడ
Cell: 98482 45036, 94900 97071, 94404 05112

తెలంగాణ గ్రామీణ బ్యాంక్
రీజనల్ బిజినెస్ ఆఫీస్, H.No: 1-3-218/1,
1st Floor, విద్యానగర్, భువనగిరి, యాదాద్రి భువనగిరి జిల్లా -508116
భవనం లీజుకు/ అద్దెకు కావలెను
తెలంగాణ గ్రామీణ బ్యాంక్, జనగాం బ్రాంచ్ మరియు హబ్ నిర్వహణ కోసం 2300 నుండి 2700 SFT విస్తీర్ణం గల భవనము మెయిన్ రోడ్డుకు సమీపంలో కావలెను. ఇతర వివరములకు బ్యాంక్ యొక్క వెబ్‌సైట్ www.tgb.bank.inని దర్శించగలరు. దరఖాస్తులు సమర్పించుటకు చివరి తేది: 14-09-2026. వివరములకు సంప్రదించవలసిన సెల్ నెం.83310 35157
తేది:30-08-2026, భువనగిరి.
సం/- రీజనల్ మేనేజర్, ప్రాంతీయ వ్యాపార కార్యాలయం, భువనగిరి.

అన్న మరణంతో మనస్తాపం చెంది.. తమ్ముడి ఆత్మహత్య

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్, న్యూస్‌టుడే: నాలుగు నెలల కిందట అన్నయ్య ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అతడితో పంచుకున్న అప్యాయతలు, ఉన్న జ్ఞాపకాలు తమ్ముడిని వెంటాడాయి. సోదరుడి మృతిని జీర్ణించుకోలేకపోయాడు. తీవ్ర మనోవేదనకు గురై.. తమ్ముడు బలవన్మరణానికి పాల్పడ్డాడు. తల్లిదండ్రులకు తీరని శోకాన్ని మిగిల్చాడు. ఈ సంఘటన స్టేషన్‌ఘన్‌పూర్ పట్టణంలో శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. గ్రామస్థులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. స్టేషన్‌ఘన్‌పూర్ పట్టణం తహసీల్దార్ కార్యాలయం ఎదుట గొడుగు ఆంజనేయులు, కవిత దంపతులు గత కొన్నేళ్లుగా టీస్టాల్ నిర్వహిస్తూ ముగ్గురు కుమారులు, కుమార్తెను పోషిస్తున్నారు. కొన్నేళ్ల కిందట పెద్ద కుమారుడు రాజశేఖర్, కుమార్తె శివరంజని వివాహాలు జరిపించారు. నాలుగునెలల కిందట రెండో కుమారుడు సంపత్ మనస్తాపంతో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అప్పటి నుంచి అన్నయ్య జ్ఞాపకాలతో చిన్న కుమారుడు గోపాల్(21) తరచూ మనోవేదనకు గురయ్యేవాడు. తల్లిదండ్రుల వద్ద మృతిచెందిన అన్నయ్య ప్రస్తావన తెస్తూ అతడు కుంగిపోయేవాడు. గత బుధవారం హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అల్లుడిని చూసేందుకు కవిత వెళ్లారు. అనంతరం కుమార్తె అత్త గ్రామం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని రఘునాథపురం గ్రామానికి ఆమె వెళ్లారు. గత శుక్రవారం రాత్రి ఇంట్లోని గదిలో గోపాల్ ఒక్కడే ఉన్నాడు. అర్ధరాత్రి దాటిన తర్వాత ఇంట్లోని సీలింగ్ ఫ్యానుకు చీరతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. శనివారం ఉదయం 9 గంటలకు కవిత ఇంటికి వచ్చారు. ఇంటి గది తలుపులు మూసి ఉన్నందున గట్టిగా అరిచారు. పక్క గదిలో నిద్రిస్తున్న పెద్ద కుమారుడు రాజశేఖర్ వచ్చి గది తలుపులు ధ్వంసంచేసి చూసేసరికి చిన్న కుమారుడు ఫ్యానుకు వేలాడుతున్నాడు. కిందికి దింపి చూడగా అతడు అప్పటికే మృతి చెందాడు. మృతుడి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వేణు తెలిపారు.

గోపాల్

కేయూలో పాము కలకలం అవాస్తవం

కేయూ సర్కిల్, న్యూస్‌టుడే: కాకతీయ యూనివర్సిటీ ఇంజినీరింగ్ విభాగం మహిళా విద్యార్థుల డీ బ్లాక్ హాస్టల్‌లోని బాత్‌రూంలోకి పాము వచ్చినట్లు శనివారం సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. హాస్టల్ చుట్టు చెట్లు, పిచ్చి మొక్కలు ఎక్కువగా ఉండటంతో తరచు పాముల బెడద ఉంటుందని, దీంతో విద్యార్థినిలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఉంది. అంతే కాకుండా పాము బాత్‌రూం డోర్‌కు గోడకు మధ్య పాకుతూ వెలుతున్న దృశ్యాలు సోషల్ మీడియాలో తెగ వైరలయ్యాయి. ఇదే విషయంపై హాస్టల్ వార్డెన్ సుమలతను వివరణ కోరగా శనివారం పాము హాస్టల్‌లోకి రాలేదని, కొందరు వ్యక్తులు కావాలనే క్రియేట్ చేసి సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారని తెలిపారు. పాత వీడియో పెట్టి అటు విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు.

పదవీ విరమణ వేళ మీ ఆత్మీయులకు
శుభాకాంక్షలు తెలపండి



మీ కుటుంబ సభ్యులు, మీ బంధువులు, మీ ఆఫీసులో సహోద్యోగులు ఎవరైనా రిటైర్ అవుతున్నారా! అయితే వారికి అందించండి అభినందన చందనాలు, ఆకాంక్షించండి వారి భావి జీవిత, సుఖమయ ఆనందాలు తెలియజేయండి ఈనాడు ద్వారా పదవీ విరమణ శుభాకాంక్షలు...
హనుమకొండ: 8008001791, 8008695558, 8008559193
వరంగల్: 8008559192, 8008550241, జనగామ: 8977792497
పరకాల, భూపాలపల్లి: 7032826704, మహబూబాబాద్: 8008001791
GST 5% అదనం

(c) eenadu

ఆలయ సమాచారం

✦ భద్రకాళి ఆలయంలో ఆదివారం ఉదయం 5.30 గంటలకు అమ్మవారికి అభిషేకం ఉంటుంది. ఉదయం 9 గంటల నుంచి మహా మండపంలో విశిష్ట కుంకుమార్చనలు జరుగుతాయి. సాయంత్రం 7 గంటలకు అమ్మవారి ఉత్సవమూర్తికి పల్లకీ సేవ ఉంటుంది. ఉదయం 7 నుంచి రాత్రి 8.30 గంటల వరకు సర్వ దర్శనాలుంటాయి.

✦ హనుమకొండ వేయిస్తంభాల ఆలయంలో ఆదివారం ఉదయం 5.30 గంటల నుంచి సామూహిక రుద్రాభిషేకాలు జరుగుతాయి. శ్రావణ మాసం ప్రత్యేక పూజలుంటాయి. ఉదయం 6 గంటల నుంచి అర్చనలు. ఉదయం 7 నుంచి రాత్రి 8.30 గంటల వరకు సర్వ దర్శనాలు ఉంటాయి.

✦ హనుమకొండలోని చారిత్రక హనుమద్గిరి పద్మాక్షి దేవాలయంలో శ్రావణ మాసోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉదయం 5.00 గంటలకు పరివార దేవతామూర్తులకు అభిషేక కార్యక్రమం జరుగుతుంది. ఆదివారం ఉదయం 7.00 గంటల వరకు మహా మంగళహారతి 7.15 గంటల నుంచి కుంకుమార్చన, పుష్పార్చన అనంతరం మధ్యాహ్నం 12.30 గంటల వరకు భక్తులకు సర్వ దర్శనాలుంటాయి. విరామం అనంతరం సాయంత్రం 4 గంటల నుంచి 6.30 గంటల వరకు సర్వదర్శనం ఉంటుంది.

✦ కాళేశ్వర క్షేత్ర ఆదిముక్తీశ్వర బాలాలయంలో ఆదివారం ఉదయం 5.30 గంటలకు ద్విలింగాలకు మహాన్యాస రుద్రాభిషేకం, ఉదయం 8 నుంచి రూ.వెయ్యితో ప్రత్యేక అభిషేకాలు, 10.30 గంటలకు శుభానంద, ముక్తీశ్వర స్వామికి నిత్య కల్యాణం, రాత్రి 7 నుంచి జ్ఞాన సరస్వతీ ఘాట్ వద్ద కాళేశ్వరం అర్చకుల త్రిహారతి, రాత్రి 8 గంటలకు ఆలయ ద్వార బంధనం.

– న్యూస్‌టుడే, రంగంపేట, హనుమకొండ సాంస్కృతికం, కాళేశ్వరం

అందుబాటులోకి ఈతకొలను

వరంగల్ క్రీడావిభాగం, న్యూస్‌టుడే: హనుమకొండ జిల్లా యువజన, క్రీడల అభివృద్ధి సంస్థ(డీఎస్‌ఏ)కు చెందిన ఈతకొలను నగర ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. సుదీర్ఘకాలంగా మరమ్మతులు పూర్తి కావడంతో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. దీంతో ఈత క్రీడాకారులు, ఔత్సాహిక యువత, చిన్నారులకు 50 మీటర్ల పొడవుగల ఈతకొలను సిద్ధమైంది. గతంలో స్విమ్మింగ్‌పూల్ ప్రధాన గోడలకు బీటలు రావడంతో మూతపడిన విషయం తెలిసిందే. తాజాగా ప్రధాన ఈతకొలను, బాలల కోసం లర్నింగ్ పూల్ అందుబాటులోకి వచ్చాయి.

జాతీయ క్రీడా దినోత్సవం రోజు: సుమారు రూ.50 లక్షల నిధులు కేటాయించి డీఎస్‌ఏ ఈత కొలనులో పనులు చేపట్టారు. జులై నెలలోనే చాలా వరకు మరమ్మతులు పూర్తి చేశారు. పలుమార్లు ట్రయల్‌రన్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మరమ్మతులు పూర్తి చేయడం, ట్రయల్ రన్స్ విజయవంతంగా ముగించడంతో నగర ప్రజలకు ఆదివారం నుంచి అందుబాటులోకి వచ్చింది. డీఎస్‌ఏకు ప్రధాన ఆదాయ వనరుగా ఈతకొలను ఉంది.

రుసుంల వివరాలు..		
అడ్మిషన్ ఫాం: రూ.200		
అడ్మిషన్ ఫీజు	1500	1000
నెలవారీ చెల్లింపులు	1500	1000

● 12 సంవత్సరాల పైబడిన వారికి.. (రూ.లలో..)
● 12 సంవత్సరాల్లోపు వారికి..

సమయపాలన

ఉదయం: ☛ 6 గంటల నుంచి 6.45 ☛ 6.45 నుంచి 7.30 ☛ 7.30 నుంచి 8.15

సాయంత్రం: ☛ 4 గంటల నుంచి 4.45 (మహిళలకు మాత్రమే) ☛ 4.45 నుంచి 5.30 ☛ 5.30 నుంచి 6.15 వరకు

వారికి రెండేళ్లు ఉచితం

నిబంధనల మేరకు ఈతకొలను పర్యవేక్షణకు అధికంగా ఖర్చు అవుతుందని ఆ కారణంతోనే రుసుములు పెంచినట్లు అధికారులు తెలిపారు. ఈత నేర్చుకోవడానికి సురక్షితమైనది ఈతకొలను. 8ఏళ్ల వయసు నిండిన బాలబాలికలు ఈత నేర్చుకోవచ్చని, ఈతకొలను పోటీల్లో జాతీయస్థాయి పతకాలు సాధించిన క్రీడాకారులకు రెండు సంవత్సరాలు ఉచితంగా ప్రవేశం కల్పిస్తామని కోచ్ రాయబారపు నవీన్ తెలిపారు.

'ఈ శ్రావణ మాసంలో మీ ఈనాడు పెళ్లిపందిరితో...

● సంతోషకరమైన పెళ్లిళ్లకు శ్రీకారం!'

● నేడు అన్ని కులాల ప్రభుత్వ ఉద్యోగుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి.నెట్ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

హనుమకొండ సాంస్కృతికం, న్యూస్‌టుడే: తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదికైన 'ఈనాడు' పెళ్లిపందిరి.నెట్ అన్ని కులాల ప్రభుత్వ ఉద్యోగుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. హనుమకొండ బాలసముద్రంలోని ఈనాడు కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు ఆదివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ లేదా యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు దిగువన పేర్కొన్న వాట్సప్ నెంబర్లకు పంపవచ్చు. మరిన్ని వివరాలకు 83744 45190, 91543 40820 చరవాణి నంబర్లలో సంప్రదించవచ్చు.

నోట్: ఈ శ్రావణంలో ప్రతి ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ నమోదుతో..

☛ ఒక నెల ప్రొఫైల్ హైలైటర్(మీ ప్రొఫైల్‌ను ఎక్కువ మంది చూసుకునే అవకాశం)

☛ అపరిమిత ఎక్స్‌ప్రెస్ ఇంట్రెస్టులు (మీకు నచ్చిన సంబంధాలకు ఆసక్తి తెలియజేసే అవకాశం)

రైలింజన్‌లో జీఎం ప్రయాణం

ప్రయాణం చేస్తూ తనిఖీ నిర్వహిస్తున్న జీఎం సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ

కాజీపేట, న్యూస్‌టుడే: సకల సౌకర్యాలు కలిగి ఉండే జీఎం ప్రత్యేక రైలును కాదని సికింద్రాబాదు రైల్వే స్టేషన్ నుంచి కాజీపేట వరకు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ రైలు ఇంజన్‌లో ప్రయాణం చేశారు. శుక్రవారం రాత్రి ఆయన సికింద్రాబాదు నుంచి కాజీపేట వరకు పుట్ ప్లేట్ తనిఖీ(రైలు ఇంజన్‌లో ప్రయాణిస్తూ) చేశారు. మణుగూరు సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ఇంజన్‌లో ప్రయాణిస్తూ లోకో పైలట్ల పనితీరు, సిగ్నల్స్ స్పష్టత, ఓవర్‌హెడ్ ట్రాక్షన్, రైలు పట్టాల పరిస్థితి, హెచ్చరికలు, గేట్‌మెన్‌ల పనితీరు, వారు లోకో పైలట్, ట్రైన్ మేనేజర్లు(గార్డు) ఇస్తున్న సిగ్నల్స్‌కు స్పందిస్తున్న తీరు, వేగ పరిమితి, మాస్టర్స్ పాయింట్స్‌మెన్‌ల అప్రమత్తతను పరిశీలించారు. సుమారు రెండున్నర గంటలు ఆయన రైలులో నిలబడి ప్రయాణం చేశారు. శనివారం సాయంత్రం కాజీపేట నుంచి హడప్సర్ రైలులో తిరుగు ప్రయాణం చేస్తూ స్థానిక అధికారులకు పలు సూచనలు చేశారు. రైలు ప్రయాణంలో నిర్దేశించిన సమయంలో కొంత ఆలస్యం జరుగుతుందని దీనిని నివారించడానికి సూచనలు, సలహాలను సంబంధిత విభాగ సిబ్బందికి తెలియజేయాలని సూచించారు. ఆయనతోపాటు డివిజనల్ రైల్వే మేనేజర్ గోపాలకృష్ణ, డివిజనల్ అధికారులు పాల్గొన్నారు.

'సమస్యల పరిష్కారానికి ప్రజాపాలన'

సూరారంలో దరఖాస్తు పరిశీలిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

ఎల్కతుర్తి, న్యూస్‌టుడే: గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసమే ప్రజాపాలన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శనివారం ఎల్కతుర్తి మండలం సూరారం, దండేపల్లి, వీరనారాయణపూర్, వల్లభాపూర్, ఇందిరానగర్ గ్రామాల్లో పల్లెపల్లె ప్రజాపాలన కార్యక్రమాల్లో భాగంగా అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. అర్హులైన వారందరు ఓటర్ల నమోదు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆరుతడి పంటలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఆయిల్‌పామ్ సాగుతో లాభాలు పొందవచ్చునన్నారు. పొలాల వద్ద సేద్యం కుంటలు ఏర్పాటు చేసుకోవాలని పేర్కొన్నారు. గ్రామాల్లో ప్లాస్టిక్ పూర్తిగా నిషేధించి, స్టీల్ పాత్రలు వినియోగించాలన్నారు. అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని పేర్కొన్నారు. గ్రామాల్లో సమస్యలు ఉంటే అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని తెలిపారు. అదనపు కలెక్టర్ శేషాద్రి, ఆర్డీవో వెంకటేష్, డీఆర్‌డీవో శ్రీను, ఏడీఏ ఆదిరెడ్డి, ఎంపీడీవో విజయ్‌కుమార్, ఏపీఎం కవిత, ఏపీవో అనిత, సర్పంచులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఒప్పంద కండక్టర్ల వినతి

ఎల్కతుర్తి: తమను అన్యాయంగా తొలగించారని 90 మంది ఒప్పంద ఆర్టీసీ కండక్టర్లు ఎల్కతుర్తి మండలం వీరనారాయణపూర్‌లో శనివారం రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు విన్నవించారు. ఉమ్మడి జిల్లాలో 300 మంది ఒప్పంద కార్మికులు ఉండగా ఈ నెల 21న 90 మందిని తొలగించారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్టీసీ అధికారులను కలిసి ఎందుకు తొలగించారని అడిగితే పట్టించుకోవటం లేదన్నారు. తమను తిరిగి ఉద్యోగాల్లో చేర్చుకోవాలని కోరారు.

నీట్ కేంద్రాల వద్ద బీఎన్‌ఎస్‌ఎస్ 163 అమలు

వరంగల్‌క్రైం, న్యూస్‌టుడే: వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో ఆదివారం జరిగే నీట్ (పీజీ) కేంద్రాల వద్ద బీఎన్‌ఎస్‌ఎస్ 163 అమల్లో ఉంటుందని సీపీ ఎన్. శ్వేత ప్రకటనలో తెలిపారు. పరీక్ష కేంద్రాలకు 500 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా ఉండవద్దని సూచించారు. సమావేశాలు, ర్యాలీ, ధర్నాలు, డీజేలు, మైకులు, ఊరేగింపులు, ప్రచారాలు నిర్వహించవద్దన్నారు. పరీక్ష సమయంలో సమీపంలోని ఇంటర్‌నెట్, జిరాక్స్ కేంద్రాలను మూసి వేయాలని సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద భారీ బందోబస్తును నిర్వహిస్తున్నామని తెలిపారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నిబంధనలు అతిక్రమించే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

హస్తినాపురం కాలనీలో చోరీ

37 గ్రాముల బంగారం, 14 తులాల వెండి అపహరణ

నెహ్రూసెంటర్, న్యూస్‌టుడే: మహబూబాబాద్ పట్టణంలోని హస్తినాపురం కాలనీలో బ్యాంకు ఉద్యోగి ఇంట్లో శుక్రవారం రాత్రి దొంగలు చోరీకి పాల్పడిన సంఘటన శనివారం వెలుగు చూసింది. పట్టణ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అజ్మీర హిమసాగర్ ఇంట్లోకి అర్ధరాత్రి దొంగలు చొరబడి బీరువాలోని 37 గ్రాముల బంగారు ఆభరణం, 14 తులాల వెండి ఆభరణాలతో పాటు రూ. మూడు వేల నగదును అపహరించారు. తెల్లవారు జామున లేచి చూసే వరకు బీరువా తెరిచిఉండటంతో పాటు సామగ్రి చిందర వందరగా పడి ఉన్నాయి. పట్టణ పోలీసులకు సమాచారాన్ని అందించగా పట్టణ ఎస్సైలు జి.ఉమ, వెంకటేశ్వర్లు క్లూస్ బృందంతో సంఘటన స్థలానికి చేరుకొని వేలిముద్రలు సేకరించారు. ఎస్సై బషీరుద్దీన్ కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు పట్టణ సీఐ అంజలి తెలిపారు.

చనిపోయిన వృద్ధురాలికి స్మార్ట్‌రేషన్ కార్డు

చెన్నారావుపేట, న్యూస్‌టుడే: ప్రభుత్వం పంపిణీ చేస్తున్న స్మార్ట్ రేషన్‌కార్డులను చనిపోయిన వ్యక్తులకు కూడా పంపిణీ చేస్తున్నారని పలువురు లబ్ధిదారులు వాపోతున్నారు. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన అడుప లసువమ్మ 2022 మార్చిలో మృతిచెందారు. రేషన్‌కార్డులో లసువమ్మ ఒకరే లబ్ధిదారులుగా ఉన్నారు. ఆమె మృతిచెందినా.. స్మార్ట్ రేషన్‌కార్డు మంజూరు కావడం పట్ల పలువురు గ్రామస్థులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. చనిపోయిన వారికి స్మార్ట్ రేషన్‌కార్డులను ముద్రించి, ప్రజాధనం దుర్వినియోగం చేయొద్దని కోరుతున్నారు.

☛ ఈ విషయమై తహసీల్దార్ అబిద్ అలీని వివరణ కోరగా.. పాత రేషన్‌కార్డుల సమాచారం ప్రకారం స్మార్ట్ రేషన్‌కార్డులను ముద్రించామన్నారు. చనిపోయిన వారి పేర్లపై ముద్రించిన స్మార్ట్ రేషన్‌కార్డులను పంపిణీ చేయకుండా.. అధికారుల వద్దనే ఉంచుతున్నట్లు పేర్కొన్నారు.

బెంగళూరులో వెంకయ్యనాయుడితో సమావేశమైన సీతారాంనాయక్

బంజారాల హక్కుల పరిరక్షణకు మాజీ ఉప రాష్ట్రపతితో భేటీ

దోర్నకల్, న్యూస్‌టుడే: దేశంలో బంజారాల హక్కుల పరిరక్షణకు మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడితో మాజీ ఎంపీ అజ్మీర సీతారాంనాయక్ శనివారం బెంగళూరులో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన హథీరాం బావాజీ మఠంపై బంజారాల వారసత్వ ఆధ్యాత్మిక హక్కులను దూరం చేయడానికి జరుగుతున్న ప్రయత్నాలను నివేదించారు. బంజారా సమాజ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిలిచే సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని దేశ వ్యాప్తంగా అధికారికంగా నిర్వహించడానికి చొరవ చూపాలని అభ్యర్థించారు. దీనిపై వెంకయ్యనాయుడు సానుకూలంగా స్పందించారని, ఆయా అంశాలపై సమగ్ర నివేదిక అందించాలని కోరినట్లు తెలిపారు. వెంకయ్యనాయుడిని కలిసిన వారిలో మాజీ మంత్రి బాబురావు చౌహాన్, బాదావత్ తారాచంద్‌నాయక్, ధనుంజయ్‌నాయక్ ఉన్నారు.

విద్య, వైద్యం, క్రీడలకు ప్రాధాన్యం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి చిత్రంలో కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, అధికారులు

వరంగల్ క్రీడావిభాగం, న్యూస్‌టుడే: సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, వైద్యంతో పాటు క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి తెలిపారు. హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో తెలంగాణ బ్యాడ్మింటన్ సంఘం హనుమకొండ అధ్యక్షుడు బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన శనివారం జరిగిన సమావేశంలో బ్యాడ్మింటన్ కోర్టును ఎంపీ కడియం కావ్యతో కలిసి ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి ప్రారంభించారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. క్రీడాకారులకు అంతర్జాతీయ స్థాయిలో మౌలిక వసతులు కల్పించి వరంగల్‌ను క్రీడా హబ్‌గా తయారు చేస్తామన్నారు. ఎన్నికల సమయంలో రేవంత్‌రెడ్డి ఉమ్మడి వరంగల్ జిల్లాకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నట్లు తెలిపారు. భారాస పాలనలో వరంగల్ వెనుబడిపోగా.. రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో వరంగల్ అభివృద్ధి 20 ఏళ్లు ముందుందన్నారు. ఇటీవల భారాస మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎమ్మెల్యే హనుమకొండలో నిరసనకు దిగడం విడ్డూరంగా ఉందన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధి ప్రజలు ముందు ఉందని, పశ్చిమ అభివృద్ధిపై చర్చకు సిద్ధమా? అని భారాస నాయకులను ప్రశ్నించారు.

☛ కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ మాట్లాడుతూ.. ధ్యాన్‌చంద్ స్ఫూర్తిగా క్రీడాకారులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. సుమారు రూ.కోటిన్నర నిధులతో ఈతకొలను, షటిల్ కోర్టులను మరమ్మతులు చేయించామని డీవైఎస్‌వో ప్రశాంత్ వివరించారు. కార్యక్రమంలో పింగిళి రమేశ్‌రెడ్డి, ఏసీపీ జితేందర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, కైలాస్‌యాదవ్, స్వామిచరణ్, స్విమ్మింగ్ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి దుర్మరణం

తాడ్వాయి, న్యూస్‌టుడే: ములుగు జిల్లా తాడ్వాయి మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడు మృతి చెందారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం అందుగుల గూడెంకు చెందిన కుంజ ప్రభాకర్ (40) గోవిందరావుపేట మండలంలోని పస్రాకు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా.. తాడ్వాయి మండలం లింగాల గ్రామం దాటిన తర్వాత మూల మలుపు వద్ద అదుపుతప్పి రహదారి పక్కనున్న గుంతలో పడిపోయారు. ప్రభాకర్ తలకు తీవ్ర గాయం కావడంతో స్థానికులు గమనించి అదే సమయంలో అటుగా వస్తున్న ఓ ప్రైవేటు వాహనంలో ములుగు జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందారు. మృతుని బంధువు మద్దెల సారయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జగదీశ్వర్ తెలిపారు.

చికెన్ ధరలు
(కిలో వెల రూపాయలలో)

వెన్‌కాబ్	
ఫాం:	117
రిటైల్:	144
డ్రెస్డ్:	223
స్కిన్‌లెస్:	252

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

కోటక్ బ్యాంక్ సంస్థలో పనిచేయుటకు గృహిణీలు, ప్రైవేట్, రిటైర్డ్ ఉద్యోగస్థులు, మార్కెటింగ్ అనుభవం గల వారు కావలెను నెలకు 25-40 వేలు సంపాదించవచ్చును Age: 30-75, Qul : 10th Cell : 9908765721, 9908926149.

శ్రీ లాంచింగ్ ప్రొడక్ట్ బేసిడ్ ఇన్వెస్ట్‌మెంట్, బైనారి బిజినెస్ కాన్సెప్ట్ స్త్రీ/పు. నిరుద్యోగులు, MLM, మార్కెటింగ్ లీడర్స్ లక్షల్లో వీక్లీటీమ్ సంపాదన. ✆ 7013203996.

FOR SALE

HNK KU క్రాస్ రోడ్& ఎర్రగట్టు గుట్ట బీజీ ఏరియాలో మంచి రన్నింగ్ కండీషన్‌లో ఉన్న టీకేఫ్/హోటల్ అమ్మబడును. సంప్ర: 9505556600, 8309953512

EDUCATION

Ekashila ITI జనగాం లో స్పాట్ అడ్మిషన్స్ కలవు. చివరితేది 04-09-2026 వరకు ట్రేడ్స్ ఎలక్ట్రీషియన్స్/ ఎలక్ట్రానిక్స్/ డిజిల్‌మెకానిక్ సంప్ర|| 8639936615, 9848470667.

TO BOOK YOUR CLASSIFIED
5 lines Advt.
B/W Rs. 430/-
Colour Rs. 495/- only
★ GST 5% అదనం
For Advertisement Enquiry
Please Contact to
80080 01791
80086 95558
80085 59193

FINANCIAL SERVICES

లేక్‌ల్యాండ్ కంపెనీ - అన్నిలోన్లు ప్రాపర్టీ, LAP, బిజినెస్, వ్యవసాయ, టేకోవర్ పర్సనల్, గ్రూప్ లోన్లు @ 7% వడ్డీ. ఏజెంట్లు కావలెను. మంచి కమీషన్. 8961920779

HEALTH & CARE

HOMEOPATHY

ఎంతటి అసాధ్యమైన వ్యాధులకైనను హోమియో వైద్యచికిత్సకై సంప్ర: 36 స||ల Exp. డా|| CH.జితేందర్ BHMS శ్రీ రాజరాజేశ్వర హోమియో క్లినిక్ Opp: న్యూబస్టాండ్ HNK. ✆ 9849117394

REAL ESTATE

FLAT FOR SALE

Hanamkonda Near NIT 2 BHK Flat 1035 Sft, E/F, Second Floor, Car Parking For Sale. Contact: 9440688833

సూర్యకల టవర్స్ బృందావన్ కాలనీ రోడ్ నం. 4, గోపాల్పూర్ కళ్యు మండువా జంక్షన్. న్యూ అపార్ట్‌మెంట్ 2BHK 30 లాక్స్ & 38 లాక్స్ అమ్మకం ✆ 9701825256

JK రెసిడెన్సి అంబేద్కర్ భవన్ పోచమ్మగుడి ప్రక్క గాంధీనగర్ ఆర్చ్‌రోడ్ న్యూ అపార్ట్‌మెంట్ E/F 1400 Sft 56 లక్షలు పార్కింగ్‌తో అమ్మకం ✆ 9849066314. HNK.

శ్రీ సాయిక్రాంతి హోమ్స్ F1 206, ఏరియా 1093, కారు పార్కింగ్, అర్జంట్ అమ్మకం 42 L నెగోషియబుల్ వడ్డేపల్లి పోస్టాఫీస్ రోడ్డు ✆7794905751, 7893457031.

హన్మకొండ టీచర్స్ కాలనీ-2లో 2BHK ఫ్లాట్ & తొర్రూరు రామకృష్ణ టాకీస్ రోడ్డులో E/S 219 గ||లు అమ్మకానికి కలదు. ✆ 8341368328, 9059973792.

HOUSE FOR SALE

2BHK House, 133 Sq.Yds, East-West Facing 16 Ft Road. Beside Amrutha Theatre, Sudhanagr, Hanamkonda. For Details ✆ 8712764919

House for Sale: 2BHK independant, West Face, 160 Sq.yards, Built up area 1150 SFT, H.No. 1691 Near community hall. contact : 7620855960 , 7709810489

HNK Busstand Comm Property Sale 98 Sq. E/F 1.55Cr Final 4Stairs Building Rental income 80,000, 2900 PerYds Oglapur 1820 Main Rd bit ✆ 9440522446.

Hasanparthy (Mandal) Hanamkonda Near Narayana Theater 300 Sq. Yrds East Facing G+2, Independent House for Sale (No-Brokers) Call: 9959735352.

HNK KU-1st గేట్‌కు ఎదురుగా రోడ్‌కు 2వ లైన్‌లో 220 Sq Yds (5800 SFT) గల కొత్త డూప్లెక్స్ ఇల్లు అమ్మబడును. సంప్ర: 9848419848.

365 Sq.Yds., నార్త్ ఫేస్ డుప్లెక్స్ హౌజ్ అమ్మబడును.సంప్ర|| భీమారం, సీతారామంజనేయ గుడి, చాణక్యపురి కాలనీ, HNK-కరీంనగర్ మేన్‌రోడ్‌కు # 9849322219

HNK శ్రీరాం కాలని 147 Sq.Yds 2550Sft గల కొత్త డూప్లెక్స్ ఇల్లు అమ్మబడును. Raj Hotel (హంటర్‌రోడ్) నుండి 5 ని||ల డ్రైవ్ ✆ 9959342889

HNK కుమార్‌పల్లి కూరగాయల మార్కెట్ వెనుక 3 అంతస్తుల బిల్డింగ్ 2& 3 BHK తూర్పు ఫేస్ గల ఇల్లు అమ్మకం.సంప్ర: 9000279471,9440430326.

ఇండిపెండెంట్ నూతన గృహములు హన్మకొండలో సుమారు 100 నుండి 300 వరకు చ.గ.లలో నిర్మించినవి అమ్మకమునకు కలవు. కన్సల్టెన్సీ ✆ 9533243989.

వరంగల్ ASM కాలేజ్ లైన్‌లో జన్మభూమి జంక్షన్ దగ్గర 230 చ||గ|| 2BHK మోడల్ ఇల్లు అమ్మబడును ✆ 8074420698.

హన్మకొండ కోర్టుగేట్ ఎదురుగా 200 గజాల G+1 కమర్షియల్ & తొర్రూర్‌లో 450 గజాల G+1 ఇల్లు అమ్మబడును. సంప్ర: 8982129129.

House For Sale
మంచి ఆర్కిటెక్చరల్ డిజైన్‌తో ఇండిపెండెంట్
Luxurious Building in 300 Sq. Yds, Plot in Prime Location, Road No. 9, Advocates Colony, Hanamkonda. Ground Floor with Two Single Bed Room Portions; First & 2nd Floor Duplex House with 3 Bed - 4 Bath, Two Full Sized Balconies, Wardrobes, Modular Kitchen, Marble Flooring, Survelliance System, etc., Contact/ Whatsup:
9550398128

LAND FOR SALE

Tamilnadu Arunachala (Tiruvannamalai) 5.87 Acres Sale. Suitable for Ashrams, Institution, Farm Houses. ✆ 9840651404.

జనగాం-హుస్నాబాద్ హైవే దగ్గరలో 1.35 ఎకరం ఎర్ర నేల తూర్పు ఫేసింగ్‌తో 600ft పొడవు 150ft వెడల్పుతో బోర్ &జాలీ ఫెన్సింగ్‌తో అమ్మబడును.పౌల్ట్రి ఫామ్స్/ ఏ ఫామ్ హైనా/ఏ తోటకైనా అనుకూలం. ✆ 8019095973.

MANGO FARM for sale
12.5 Acres,
RTC Bus Route Road,
Near SIDDIPET- MUSTABAD "T" JUNCTION,
WITH 3 BORE WELLS.
TOTAL FENCING
PH:9391515600

6.32 ఎకరాల వ్యవసాయ భూమి అమ్మకమునకు కలదు పెంచికలపేట (V) ఆత్మకూర్ (M) వరంగల్ (D) per Acre Rs.45 Lacks సంప్ర: 9177272717

PLOT FOR SALE

Rampur, Madikonda, Open Plots, Gated Community, KUDA/GWMC Layout Direct Owner. Bookings Open, @ 9000/- Sq.Yd Ph: 8143841133.

HMDA & RERA Permission Plots at Hyderabad Exit No.10, Tharamathipeta, Very near ORR. Sq.Yd. 15,000/-. Bank Loan. ✆ 8074634557.

HMDA Uppal Bhagayath 200 syd, 36X60, 60ft-Rd, S/F & Medypally D-Mart B/s 321 yd 472 yd PNT-Cly. ✆ 9985191111/ 9393936379.

LRS Paid Plots: 160 sqyds &140 sqyds, West Facing, Sainagar Colony, Komatpally(V) Bhimaram(M) Hanamkonda Dist. 1.5 KM From Komatpally Toll Gate. ✆ 9515365275, 9290177517

WGL, SRR తోట బొడ్రాయి ఎదురు, వాస్తుకు సరిపోయే తూర్పు వీధిపోటు గల 278 చ.గ.ఖాళీ స్థలం 41X61 మార్కెట్‌ధర కంటే గజానికి రూ|| 5వేలు తక్కువకు అమ్మబడును. నోబ్రోకర్స్ ✆ 9000585758

వరంగల్ ఉర్సుగుట్ట దగ్గర 120fts రోడ్డుకు W/F కమర్షియల్ Plot అమ్మబడును. సంప్ర|| 9440709861, 9010871331

HNK, ప్రశాంత్ నగర్, డాక్టర్స్ కాలనీలో 158 Sq.yds (32X46), ఈశాన్యం వీధి పోటు గల ప్లాట్ అమ్మబడును, నో బ్రోకర్స్. సెల్: 9030639936.

వరంగల్ హనుమకొండ, నక్కలగుట్ట కాలనిలో 312 చ.గ. ప్లాటు మల్కాజిగిరి 161 చ.గ.లో G+1 ఇల్లు ప్లాట్లు అమ్ముటకు, కొనుటకు ✆8801380007

హన్మకొండ, కుమార్‌పల్లి మార్కెట్ రోడ్డు, IInd Bit, 240 గజాలు ప్లాట్ with house అమ్మకానికి కలదు. సంప్రదించండి: ✆ 8247778661.

Sq.yd @ 7500/- నుండి 12,500/- వరకు HMDA లేఅవుట్లు Near Bibi Nagar, AIIMS & Infosys ✆ 9246375621.

వరంగల్ మామునూర్ ఎయిర్‌పోర్ట్‌కి కేవలం 6 కిలోమీటర్ల దూరంలో కుడా అప్రూవ్డ్ లే అవుట్ ప్లాట్స్ రూ.10,999/- గజం సంప్ర|| 9573689941.

స్టేషన్ ఘన్‌పూర్ DTCP Approved ఫామ్ ప్లాట్స్ లాంచింగ్ ఆఫర్ 10 గ్రామ్స్ గోల్డ్ EMI సౌకర్యం కలదు. ఫోన్: 9642223242.

కేసముద్రం రైల్వేస్టేషన్ & బస్టాండ్‌కు అతి సమీపములో 190 గ., 50 Ft రోడ్ ఫేసింగ్ కార్నర్ ప్లాట్ అమ్మకానికి కలదు. సంప్ర: 9848783601, 6305295797

HNK ORR ఎల్కుర్తి జంక్షన్ ప్రక్కన 33'X43',140Sq.Yds N/E ఫేసింగ్ కలిగిన లేఅవుట్ Open ప్లాట్ అమ్మబడును. 9985349526, 9250219250

మడికొండ Opp. కెనరా బ్యాంక్ శ్రీసాయి ఆర్చిడ్ కాలనీ ప్రక్కన ఇండ్ల మధ్య గల 160, 180& 200 Sq.Yds లేఅవుట్ ఓపెన్ ప్లాట్స్ అమ్మబడును. లోన్ సౌకర్యం. ✆ 9985349526.

SSV INFRA DEVELOPERS
RAGHUNATHPALLY
OPEN PLOTS FOR SALE
READY TO BUILD SHOPS & HOUSES
మెయిన్ రోడ్‌కు ఆనుకొని అన్ని సదుపాయములతో డవలప్‌మెంట్ చేయబడిన వెంచర్‌లో (సి.సి.రోడ్స్, కాంపౌండ్స్ వాల్, అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్, ట్యాప్ కనెక్షన్ మరియు స్ట్రీట్ లైట్స్) కలవు. బస్టాండ్‌కి, మండల కేంద్రానికి అతి సమీపములో, కమర్షియల్ ప్లాట్స్‌కి 250 నుండి 500 గజములు, సెమీ కమర్షియల్ మరియు రెసిడెన్షియల్ ప్లాట్స్‌కి సుమారు 175 నుండి 300 గజముల మధ్య కలవు. వెంటనే సంప్రదించండి.
కాంటాక్ట్:
Ph: 99494 49659

HYD రోడ్‌ఫేసింగ్ చిన్నపెండ్యాల LP రిసార్ట్ ప్రక్కన West 200' రోడ్ కలిగిన 103'X160' = 1831 Sq.Yds కమర్షియల్ ఓపెన్‌ప్లాట్ అమ్మబడును. ✆ 9985349526

హైదరాబాద్ హైవే మడికొండ, రెడ్డి పంక్షన్ హాల్, మాస్టర్ జి స్కూల్ బ్యాక్ సైడ్ 250 గజాల లేఔట్ ప్లాట్ అమ్మబడును. సంప్ర: 7396132480.

COMMERCIAL SPACE FOR SALE

భవానినగర్ వడ్డెపల్లి ఆర్చి దగ్గరగా మెయిన్‌రోడ్ ఫేసింగ్ గల 70X67=501 గజాలు కమర్షియల్ భూమి అమ్మబడును. కాల్: 8074589441.

TO LET

2-BHK Flat for rent Grd Floor, 2nd floor Opposite to NIT college prashanthnagar Colony Kazipet. ✆7793959484, 7396273579.

COMMERCIAL

At Hanamkonda Kakaji Colony in Vijaya Kakatiya Elite (Previous Vijaya Talkies) Shutter No-8 For Rent ✆ 7893816749.

300 sft G+2 F/F, office space for rent at 12-1-88, pinnavari street, warangal, contact: 8978967320

TO-LET కమర్షియల్
HNK, కిషన్‌పుర, రోడ్ నెం.4, H.No. 5-10-74, 1st & IInd ఫ్లోర్స్ Each Floor 2500 S.Ft. కాలేజీలకు, బ్యాంకులకు, ఆఫీసులకు మొ||లగు వాటికి కిరాయికి ఇవ్వబడును.
సంప్ర|| 9701818008

JOBS

WANTED
Kakatiya Solar Company హన్మకొండలో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ & టెలికాలర్స్ మరియు టెక్నీషియన్స్ కావలెను. ఉమ్మడి వరంగల్ జిల్లా, నెలకు 15-20 వేలు + Incentives + Allowances. ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
+918500245750, +918125222834

హైదరాబాద్ సిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయడానికి బ్రాహ్మణ స్త్రీలు కావలెను. జీ|| 25K-30K, భోజనము + వసతి కల్పించబడును. వెంటనే ✆ 9866252220

JOBS
వరంగల్ సర్జికల్స్ & మెడికల్స్‌లో పని చేయుటకు MARKETING PERSONS కావలెను.
• Two Wheeler Must
Qul: 10th above
VISHAL SURGICALS & MEDICALS
పిన్నవారి స్ట్రీట్, వరంగల్.
Main Branch: నారాయణగూడ, హైదరాబాద్
8099784135

టూవీలర్ సర్వీస్ సెంటర్లో వాహనాలను కడగటానికి, కష్టపడి చేసే అబ్బాయిలు/ ఫ్రెషర్లు కావలెను. జీతం+ ఇన్‌సెంటివ్‌లు కలవు. చిలుపూరి సుజుకి, ములుగు రోడ్, హన్మకొండ. సంప్ర: 9849841155

హనుమకొండలో హౌస్‌కీపింగ్ బాయ్స్ & హెల్పర్స్ బాయ్స్ అర్జెంటుగా కావలెను 9 గం. డ్యూటీ 4 w/o ESI+PF మంచి జీతం. సంప్ర: 9032153413.

MBA చదువుకున్న 3 సేల్స్ మెన్స్ కావలెను జీతం 15,000/- వెంటనే సంప్ర|| 9248032526, 9000910870 . పద్మావతి పర్నిచర్ షాప్ శివనగర్.

వరంగల్‌లోని ప్రముఖ బట్టలషాపులో పనిచేయుటకు సెక్యూరిటిగార్డ్స్ (M) కావలెను. Sal:16000+ ESI+PF, 4 W/Off's ✆ 9581251999, 9121831971.

హోటల్‌లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్, డిగ్రీ లేదా ఇంజనీరింగ్ అర్హతతో పాటు కంప్యూటర్ ఆపరేటింగ్ వర్క్ వచ్చి ఉండాలి. ✆ 8008911611.

వరంగల్ "O" సిటిలో ఇంట్లో వంటచేయుటకు మరియు M.K నాయుడు హోటల్ క్లీనింగ్ చేయుటకు స్త్రీలు మాత్రమే కావలెను. Cont: 9963282785.

Hanamkonda NGO's Colony దగ్గర ప్రైవేట్ హాస్పిటల్‌లో పనిచేయుటకు PRO కావలెను. సెల్: 9491233704.

బోటిక్ హెల్పర్ కావలెను. బ్లౌజ్‌హుక్స్ (Hemming) చేయడం, షాప్ క్లీనింగ్ జీతం: అనుభవాన్ని బట్టి 10-15 వేల వరకు, సమయం: 10AM-9.30 PM సంప్ర: 9390112228.

BPCL పెట్రోల్ పంప్‌లో పనిచేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. గొల్లపల్లి, యాదవ్‌నగర్, హన్మకొండ. 9059000536, 9849301317

Computer Operator కావలెను. Photoshop వచ్చి ఉండాలి. Salary 12,000. Contact only Whatsapp. 6309019145

ములుగు జిల్లా కేంద్రంలో టూవీలర్ షోరూం నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, టెక్నీషియన్స్ కావలెను. సెల్: 9100441825, 9963250946.

ఆర్వి డిజిటల్స్ - తిరుపతి నందు పనిచేయుటకు గ్రాఫిక్ డిజైనర్స్ (ఫోటోషాప్, కోరల్ డ్రా తెలిసినవారు), మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 86880 56789.

WANTED
వందేభారత్ DEVELOPER'S 5-Crores Club లో జాయిన్ అవ్వడానికి హైదరాబాద్‌లో ఉన్న రియల్ ఎస్టేట్ సంస్థ మార్కెటింగ్ సిబ్బందిని ఆహ్వానిస్తుంది
Fortuner Car, Villa, 1 Kg Gold
2 year's Time
✆ 77991 60000

WANTED
Wanted Audio Video Technicians,
Qualification: Inter or Diploma, + Marketing Person (Degree).
Suntek AV Solutions, HNK
Ph: 9959944899

WANTED
హనుమకొండ, హంటర్‌రోడ్డులోని పెట్రోల్‌బంక్‌లో పనిచేయడానికి పంప్ Operators (M/F) & టాలీ అకౌంటెంట్ కావలెను.
+91 9985340543
+91 9848290109

Exp. ఆయాలు / వార్డ్ బాయ్స్ నర్సులు కావలెను. జీతం: 21000/-నుండి 30,000/- వరకు ఇవ్వబడును. Hyd లో. Ph: 8096770770/ 9985601234.

రిషిక్ ఎంటర్‌ప్రైజెస్ హనుమకొండ షాప్ నందు పనిచేయుటకు HNK లోకల్‌గా ఉండే మేల్/ ఫిమేల్ వర్కర్ కావలెను.వయసు 35 సం||రాల లోపు 8309157685.

WANTED
హైదరాబాద్ లోని ఇబ్రహీంపట్నం దగ్గరలో ఉన్న మా ఫామ్ ల్యాండ్ లో రెండు కుటుంబాలు ఉన్నాయి. వారు వివిధ రకాల పనులు చేస్తుంటారు.
ఆ కుటుంబాలు చేసే పనులు సూపర్‌వైజు చేయడానికి ఒక ఇంచార్జ్ కావాలి.
నెలకు జీతము 30,000.
వయస్సు 25 నుండి 40 సం|| లు,
అర్హత - ఇంటర్మీడియట్.
ఏదైనా రంగంలో ఇంచార్జ్ కాని సూపర్వైజర్ గా కాని పనిచేసిన అనుభవం ఉండాలి.
ఇంటర్వ్యూ తేదీలు 31-08-26, 01-09-26 & 02-09-26,
టైమింగ్స్ : ఉ. 10 నుండి 6 సా.
ఇంటర్వ్యూ కొరకు ఫోటోలు తీసుకుని రాగలరు.
సంప్రదించండి : కామినేని హాస్పిటల్ దగ్గర, సూర్యోదయ కాలనీ, L.B.నగర్, హైదరాబాద్. Ph. 7842226933.
Mail : hradmin@sribalajiads.in

FACULTY/ TEACHERS

Wanted P.E.T for a high school near Alankar, HNK. Ph: 9618130671, 7702994750

Wanted Primary English Teacher and Computer Teacher for a reputed English Medium High School ✆ 6300522259, 8686111474.

Wanted Teacher Hindi V to X Maths (For X) 1 Period zero Hours, Salary Negotiable. St. George High School (E/M), Kadipikonda, Kazipet, HNK ✆ 9949443875.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

ప్రజలను పట్టించుకోని ప్రభుత్వం

మాట్లాడుతున్న దయాకర్‌రావు

దేవరుప్పుల రూరల్, న్యూస్‌టుడే: అమలు కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మాజీ మంత్రి దయాకర్‌రావు భారాస కార్యకర్తలకు సూచించారు. దేవరుప్పులలోని ఓ వేడుకల మందిరంలో శనివారం పార్టీ మండల సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో దయాకర్‌రావు మాట్లాడుతూ.. సెప్టెంబరు నెలనుంచి వారం రోజులపాటు వినూత్న కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. 1000కి జలా పాలన పూర్తిచేసుకోవాలన్నారు. కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన వరకు ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. అనంతరం జనేవల మల్లన్నగండి రిజర్వాయర్‌లో పడి మృతిచెందిన మహేందర్ నర్సిరెడ్డి కుటుంబాన్ని దయాకర్‌రావు పరామర్శించారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు తీగల దయాకర్, ప్రధాన కార్యదర్శి చింత రవి, జిల్లా యువజన నాయకులు పల్లా సుందర్‌రాంరెడ్డి, బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కొడకండ్ల, న్యూస్‌టుడే: ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టేందుకు ప్రతీ కార్యకర్త సిద్ధంగా ఉండాలని మాజీ మంత్రి దయాకర్‌రావు పిలుపునిచ్చారు. శనివారం కొడకండ్ల భారాస కార్యాలయంలో సింధె రామోజీ అధ్యక్షతన జరిగిన పార్టీ మండల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో జిల్లా భారాస నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీకేఎంలో సీ సెక్షన్‌లే అధికం

సాధారణ ప్రసవాల కంటే శస్త్ర చికిత్సలే ఎక్కువ

గిర్మాజీపేట, న్యూస్‌టుడే: వరంగల్‌లోని చందాకాంతయ్య స్మారక(సీకేఎం) ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రికి ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు ఉమ్మడి ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల నుంచి గర్భిణులు ప్రసూతి కోసం వస్తుంటారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో ప్రసవానికి రూ.వేలల్లో ఖర్చవుతుండటంతో పాటు అవసరం లేకుండా డబ్బుల కోసం సిజేరియన్లు చేస్తారనే ఆరోపణలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో పేద, మధ్యతరగతి గర్భిణులు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. అయితే ఈ ఆసుపత్రిలో అవుతున్న ప్రసవాల్లో అధికంగా సీ సెక్షన్ ఆపరేషన్ల ద్వారా జరిగిన ప్రసవాలే ఉండడంతో పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

- ఏడాది కాలంలో ఆసుపత్రిలో మొత్తం 6,174 ప్రసవాలు జరగగా.. అందులో సాధారణ ప్రసవాలు 2,288 ఉండగా.. సీ సెక్షన్ ఆపరేషన్లు 3,886 ఉన్నాయి. సాధారణ ప్రసవాలు 37 శాతమే.

ఆసుపత్రికి వచ్చిన గర్భిణులు, బాలింతలు

అత్యవసర పరిస్థితుల్లో వస్తూ..

గర్భిణీ, గర్భంలోని శిశువు ఆరోగ్య పరిస్థితుల ఆధారంగా తప్పనిసరి పరిస్థితుల్లోనే.. శస్త్రచికిత్స ద్వారా ప్రసవాలు చేస్తున్నట్లు సీకేఎం ఆసుపత్రి వైద్యులు చెబుతున్నారు. చాలావరకు గర్భిణులు ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స తీసుకుంటూ.. అత్యవసర పరిస్థితుల్లో సీకేఎం ఆసుపత్రికి వస్తుండటంతోనే సీ సెక్షన్‌ల సంఖ్య పెరుగుతుందని చెబుతున్నారు.

సాధారణం 39 శాతమే..

సీకేఎం ఆసుపత్రికి ప్రతిరోజు ఓపీ సేవల కోసం 300 మందికి పైగా గర్భిణులు వస్తుంటారు. అందులో సుమారు 20 నుంచి 30 మంది వరకు ప్రసవం కోసం ఆసుపత్రిలో చేరుతారు. ప్రతిరోజు 10 నుంచి 15 మంది ప్రసవం అవుతారు. వాటిలో చాలావరకు శస్త్రచికిత్స ద్వారా జరగడం ఆందోళన కలిగించే అంశం. తల్లీబిడ్డల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచాలని వైద్యఆరోగ్యశాఖ ఆదేశాలు జారీ చేస్తున్నప్పటికీ.. క్షేత్రస్థాయిలో అమలు కావడంలేదనే ఆరోపణలు ఉన్నాయి.

తల్లీబిడ్డకు ఇబ్బందే..

సీ సెక్షన్ ఆపరేషన్ ప్రసవాల్లో తల్లీ బిడ్డలకు ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. శస్త్రచికిత్స ద్వారా జన్మించిన పిల్లల్లో రోగనిరోధకశక్తి సన్నగిల్లడం, శ్వాసకోశ, అర్జీల సమస్యలు ఎక్కువగా ఉంటాయని చెబుతున్నారు. సీజేరియన్ కేసుల్లో మాతృ మరణాలు అధికంగా ఉంటున్నాయని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. మరోవైపు కాసులకు కక్కుర్తి పడి కొన్ని ప్రైవేట్ ఆసుపత్రులు అవసరం లేకున్నా సీజేరియన్లు చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి.

మేమున్నాం.. మీకు తోడుగా
ఇతరాలు: 80085 74872
జనగామ అర్బన్: 80749 20132
పాలకుర్తి: 99638 63862
స్టేషన్‌ఘన్‌పూర్: 90521 83243
జఫర్‌గఢ్: 98662 50618
(10 AM TO 1 PM)

నర్మెట్ట, న్యూస్‌టుడే: నర్మెట్టలోని 11వ వార్డులో మురుగు కాలువ పిచ్చిమొక్కలు, వ్యర్థాలతో నిండి దుర్వాసన వస్తోంది. కాలువలను శుభ్రం చేయించాలి.
- కాలనీవాసులు, నర్మెట్ట.

సమాధానం: సమస్యను పరిశీలించి రెండు రోజుల్లో శుభ్రం చేయిస్తాం. - గోపగోని శ్రీధర్‌గౌడ్, సర్పంచి.

కాంగ్రెస్‌లో చేరిక

రఘునాథపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని ఎల్లారెడ్డిగూడెం సర్పంచి గద్దం జోజి, పంచాయతీ పాలక వర్గ సభ్యుడు ఎల్లయ్యతో పాటు పలువురు స్థానిక నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. వరంగల్‌లోని హనుమకొండలోని క్యాంపు ఆఫీసులో ఎమ్మెల్యే కడియం శ్రీహరి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రాజారాం, నాయకులు లింగాల్, కోళ్ల రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణాష్టమిని ఘనంగా నిర్వహిద్దాం

లింగాలఘనపురం, న్యూస్‌టుడే: జిల్లాకేంద్రంలోని బతుకమ్మకుంటలో సెప్టెంబరు 4న శ్రీకృష్ణ స్వామిలో నిర్వహించే కృష్ణాష్టమి వేడుకలను నెల్లుట్లలో యాదవ సంఘం ప్రతినిధులు శనివారం సమావేశం నిర్వహించారు. స్థానిక సామాజిక భవనంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా ప్రతినిధులు మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయి వేడుకలను కుటుంబ సమేతంగా తరలివచ్చేలా చూడాలని కోరారు. సమావేశంలో సంఘం మండల నాయకులు, గ్రామ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

మాతా, శిశు మరణాల అదుపే లక్ష్యం

హనుమకొండ చౌరస్తా, న్యూస్‌టుడే: నవజాత శిశువులు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా శిశు, మాతృ మరణాల రేటును గణనీయంగా తగ్గించడమే లక్ష్యంగా వరంగల్‌లో సెంట్రల్ జోన్ పీడియాట్రిక్స్ సమావేశం జరిగింది. ఛైర్మన్ డాక్టర్ బలరాం ఆధ్వర్యంలో యువ వైద్యులకు ఆరు కీలక అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. సీఐఏపీ ఎగ్జిక్యూటివ్ బోర్డు సభ్యులు బి.సుగుణాకర్‌రెడ్డి, రాజశేఖర్‌రావు, వెంకటేశ్వర్‌రావు, శేషుమాధవ్, పీపీటీఎస్ ప్రతినిధులు విజయ్‌కుమార్, కృష్ణమూర్తి, భాస్కర్, శ్రీధర్, వరగంల్ పీడియాట్రిక్ సొసైటీ నాయకులు రమేష్, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

నీరంతా.. వృథా!

అసలే వర్షాభావం.. తాగునీటికి ఇబ్బంది పడుతున్న తరుణంలో మున్సిపల్ నల్లాల ద్వారా సరఫరా అవుతున్న నీరు వృథాగా పోతుండడం విస్మయం కలిగిస్తోంది. జనగామ పట్టణంలో బస్టాండ్ రోడ్డు వెంబడి పలు వ్యాపార, వాణిజ్య సముదాయాల ఎదుట ఉన్న నల్లాల నుంచి ఉదయం వేళలో ప్రతి రోజూ జలాలు పోతున్నాయి. ఆయా భవనాల యజమానులు కుళాయిలను కట్టేసి నీటిని పొదుపు చేయాలని పలువురు సూచిస్తున్నారు. - న్యూస్‌టుడే, జనగామ టౌన్

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

విద్యార్థినికి జ్ఞాపిక అందిస్తున్న ఉపాధ్యాయులు

జనగామ టౌన్, న్యూస్‌టుడే: పట్టణంలోని సెయింట్‌మేరీస్ ఉన్నత పాఠశాలలో శనివారం తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. 2025-26 విద్యా సంవత్సరంలో పదో తరగతి ఫలితాల్లో పాఠశాలకు చెందిన కె.అంజనాసౌమ్య అనే విద్యార్థిని వంద మార్కులు సాధించారు. ఆమెను పాఠశాలలో ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ జైమోన్ థామస్, ఉపాధ్యాయులు రంగరాజు ప్రసాద్, జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గడువులోగా సర్ రెండో విడత

దృశ్యమాధ్యమ సమీక్షలో పాల్గొన్న కలెక్టర్ ఇతర అధికారులు

జనగామ, న్యూస్‌టుడే: ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరించి జిల్లాలో సర్ కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించేందుకు అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి దృష్టికి తెచ్చారు. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి హైదరాబాద్ నుంచి శనివారం నిర్వహించిన దృశ్యమాధ్యమ సమీక్షలో అదనపు కలెక్టర్ బెన్షాలోమ్‌తో కలిసి కలెక్టరేట్ నుంచి కలెక్టర్ పాల్గొన్నారు. సమీక్ష అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులకు మార్గనిర్దేశం చేశారు. జిల్లాలో అనామలీస్, అన్ మ్యాపింగ్ ఓటర్లకు సంబంధించి నోటీసులు జారీ చేసి ఎప్పటికప్పుడు వివరాలను ఆన్‌లైన్‌లో చేర్చాలన్నారు. నోటీసులను సంబంధిత వ్యక్తులకు మాత్రమే అందజేయాలని, ఈ విషయమై ఈఆర్వోలు, ఏఈఆర్వోలు పర్యవేక్షించాలని ఆదేశించారు. నోటీసుల అందజేత, ఓటర్లు అధికారి ముందు వివరణ, ఆధారాలు సమర్పించేందుకు గడువు తేదీ గురించి రెండు రోజుల ముందు గుర్తు చేయాలన్నారు. సమావేశంలో ఆర్డీవోలు గోపీరాం, కిరణ్‌ప్రకాశ్, శ్రీధర్ పాల్గొన్నారు.

వైభవంగా దేవతామూర్తుల కల్యాణం

వేడుకల్లో పాల్గొన్న భక్తులు

రఘునాథపల్లి, న్యూస్‌టుడే: రఘునాథపల్లిలో శనివారం శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి మాత వార్షికోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ ట్రస్టీలు లగిశెట్టి భిక్షపతి, బాలామణి, గంగాధర్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలో ప్రత్యేక పూజలతోపాటు శ్రీ కాశీవిశ్వేశ్వర స్వామి-పార్వతీ మాత, శ్రీ పద్మావతి- వేంకటేశ్వర స్వామి, శ్రీ సీతారామచంద్ర స్వామి, శ్రీ సువర్చల- ఆంజనేయ స్వామి కల్యాణాలు జరిపారు. తర్వాత హోమాలు, పూర్ణాహుతి, తీర్థప్రసాద వితరణ, సంకీర్తన కార్యక్రమాలను నిర్వహించారు.

భారీగా తరలివచ్చిన భక్తజనం

జఫర్‌గఢ్, న్యూస్‌టుడే: జఫర్‌గఢ్‌లోని పడమర కొండపై కొలువుదీరిన లక్ష్మీనరసింహస్వామి జాతరకు పెద్ద సంఖ్యలో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు. ముందుగా కోనేరులో భక్తులు స్నానమాచరించి పూజలు చేసి మొక్కులను సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు అన్నదానం చేశారు.

భక్తులకు అన్నదానం చేస్తున్న సంఘం ప్రతినిధులు

రామాలయంలో రక్షాబంధన్ వేడుకలు

వేడుకల్లో పాల్గొన్న వీహెచ్‌పీ ప్రతినిధులు

జనగామ టౌన్, న్యూస్‌టుడే: పట్టణంలోని శ్రీరాంనగర్ కాలనీలో శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో శనివారం వీహెచ్‌పీ ఆధ్వర్యంలో రక్షాబంధన్ కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకులు మోహనకృష్ణ భార్గవ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణకు పాటుపడాలని సూచించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

శోభాయమానంగా సప్త శనివార వ్రతం

జనగామ టౌన్, న్యూస్‌టుడే: కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి అనుగ్రహం కోసం మహిళలు సప్త శనివార వ్రతాలు ఆచరిస్తారు. ఏడు శనివారాలు స్వామి వ్రతాలు చేస్తూ ఆయన స్మరణలో ఉంటారు. పట్టణంలోని గుండ్లగడ్డ ఆలయంలో చుంచు శంకర్ నివాసంలో శనివారం సప్త శనివార వ్రతాలు ప్రారంభించారు. స్వామివారికి పిండి దీపాలు వెలిగించారు. కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొని వేంకటేశ్వర స్వామి స్తోత్రాలు, భజనలు ఆలపించారు.

భక్తిశ్రద్ధలతో వెంకన్నకు పూజలు

చిల్పూర్, న్యూస్‌టుడే: చిల్పూర్‌గుట్ట శ్రీ బుగులు వేంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారు-అమ్మవార్ల వార కల్యాణ మహోత్సవం శనివారం వైభవంగా జరిగింది. భక్తులు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవార్లను, స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో అర్చకులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

న్యాయం చేయాలంటూ ఠాణాలో ఆందోళన

ఆందోళన చేస్తున్న మృతురాలి బంధువులు, గ్రామస్థులు

లింగాలఘనపురం, న్యూస్‌టుడే: లింగాలఘనపురంలో మానసిక ఆందోళనతో ఆరోగ్యం క్షీణించి శుక్రవారం రాత్రి బెజ్జం అండాలు(68) మృతి చెందారు. ఆమె బంధువులు, గ్రామస్థులు మృతికి కారకులైన సదరు వ్యక్తులపై కేసు నమోదు చేయాలని, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం పోలీస్‌స్టేషన్‌లో ఆందోళన చేపట్టారు. ఇల్లు అమ్ముకోనివ్వకుండా అడ్డుకుని అండాలు మృతికి, ఆమె కోడలు ఆత్మహత్యాయత్నానికి కారకులైన కుటుంబంపై చర్యలు తీసుకునే వరకు దహనసంస్కారాలు చేసేది లేదంటూ భీష్మించారు. ఈ క్రమంలో వారు సదరు వ్యక్తుల ఇంటిని ముట్టడించేందుకు ప్రయత్నించారు. జనగామ సీఐ సత్యనారాయణరెడ్డి, లింగాలఘనపురం ఎస్సై శ్రవణ్‌కుమార్, రఘునాథపల్లి ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో పోలీసులు అడ్డుకున్నారు. అంత్యక్రియలు పూర్తయ్యే వరకు పికెటింగ్ నిర్వహించారు.

నీటిలో మునిగి యువకుడి మృతి

భాస్కర్

చిల్పూర్, న్యూస్‌టుడే: నీట మునిగి ఓ యువకుడి మృతి చెందిన సంఘటన శనివారం చిల్పూర్ మండలం గార్లగడ్డ తండా శివారు మల్లన్నగండి వద్ద చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బచ్చన్నపేటకు చెందిన దేవరకొండ భాస్కర్ (20) అనే యువకుడు శనివారం స్నేహితులతో కలిసి చిల్పూర్ మండలంలోని గార్లగడ్డతండా శివారులో ఉన్న మల్లన్నగండి ప్రాంతానికి వెళ్లారు. పైనుంచి నీరు జాలువారుతున్న ప్రాంతంలో వారంతా కలిసి కొద్దిసేపు సేద తీరారు. అనంతరం పక్కనే జలాశయం నుంచి నీటిని విడుదల చేసే గేట్ల సమీపంలోని జలంలోకి దిగారు. ఈ క్రమంలో భాస్కర్ గల్లంతయ్యారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా.. చిల్పూర్ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న వీరన్న నీటిలోకి దిగి 40 నిమిషాలు శ్రమించి యువకుడి మృతదేహం వెలికి తీశాడు. మృతుడి తండ్రి మల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

గ్యాస్ ఇప్పిస్తామంటూ మోసం

స్టేషన్‌ఘన్‌పూర్, న్యూస్‌టుడే: స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని ఇప్పగూడెం గ్రామానికి చెందిన బొంకూరి ప్రహ్లాద్‌కు నూతన గ్యాస్ కనెక్షన్ వచ్చిందంటూ గుర్తు తెలియని వ్యక్తి ఫోన్‌లో మోసం చేసిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం ఉదయం గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి మీకు గ్యాస్ కనెక్షన్ మంజూరైందని తక్షణమే రూ.4 వేలు ఫోన్‌పేలో కొట్టాలని.. శనివారం స్టేషన్‌ఘన్‌పూర్ కార్యాలయానికి వెళ్లి తీసుకోవాలని నమ్మబలికాడు. దీంతో నమ్మిన బాధితుడు నిజమే అనుకొని వెంటనే రూ.4 వేలను పంపించారు. శనివారం ఉదయం గ్యాస్ కార్యాలయానికి వెళ్లి అడగగా.. అలాంటిదేమి లేదని నూతన కనెక్షన్లు లేవని సిబ్బంది చెప్పారు. దీంతో మోసపోయానని తెలుసుకున్న యువకుడు వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

అపశ్రుతి మధ్య అంత్యక్రియలు

లింగాలఘనపురం, న్యూస్‌టుడే: ఉత్తరప్రదేశ్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గోపగాని శ్రీదేవి(19) అలియాస్ మిట్టూ అంత్యక్రియలు అపశ్రుతుల మధ్య పూర్తయ్యాయి. మిట్టూ మృతదేహాన్ని తరలిస్తున్న అంబులెన్స్ మార్గం మధ్యలోనే ఆవును ఢీకొట్టడంతో మృతి చెందింది. అంబులెన్స్ మరమ్మతులకు గురవడంతో మరో అంబులెన్స్‌లో నెల్లుట్లకు తీసుకొచ్చారు. వాహనంలో నుంచి మృతదేహాన్ని కిందికి దించిన తాత అంబాల యాదగిరి స్పృహ తప్పి పడిపోయారు. ఖననం చేసేందుకు మృతదేహాన్ని ట్రాక్టర్‌లో తరలిస్తుండగా మిట్టూ అమ్మమ్మ అంబాల బాలమణి అనారోగ్యానికి గురవడంతో చికిత్స కోసం జనగామ జిల్లా ఆసుపత్రికి తరలించారు.

చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

జనగామ అర్బన్, న్యూస్‌టుడే: క్రీడలు శారీరక దృఢత్వానికి, మానసిక ఉల్లాసానికి ఎంతో అవసరమని, విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని జిల్లాకేంద్రంలోని ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.కె.శ్రీనివాస్ సూచించారు. శనివారం మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ధ్యాన్‌చంద్ చిత్రపటానికి ప్రిన్సిపల్, అధ్యాపకులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కళాశాలలో నిర్వహించిన వివిధ క్రీడాపోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. అలాగే గతేడాది జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులను సత్కరించారు. కార్యక్రమంలో పీడీ టి.కల్యాణి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

జఫర్‌గఢ్‌లో..

జనగామ టౌన్, న్యూస్‌టుడే: జాతీయ క్రీడల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జనగామ రన్నర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 5కే రన్ నిర్వహించారు. పట్టణంలోని జనరల్ ఆసుపత్రి నుంచి ప్రారంభమైన పరుగు బతుకమ్మకుంట వరకు నిర్వహించారు.

ధ్యాన్‌చంద్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధ్యాపకులు

జఫర్‌గఢ్, న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థిని చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోని జాతీయ స్థాయిలో రాణించాలని జఫర్‌గఢ్ కస్తూర్బాగాంధీ విద్యాలయం ప్రత్యేక అధికారి నవీన సూచించారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా విద్యార్థినులతో పాఠశాలలో క్రీడ విన్యాసాలు చేయించారు.

ఆదర్శ పాఠశాలలో బాలసభ

బహుమతులు అందుకుంటున్న విజేతలు

లింగాలఘనపురం, న్యూస్‌టుడే: ఆదర్శ పాఠశాలలో విద్యార్థులే నిర్వాహకులుగా వ్యవహరిస్తూ బాలల విజ్ఞాన వేదిక సభను దిగ్విజయంగా నిర్వహించారని ప్రిన్సిపల్ జి.సునీత పేర్కొన్నారు. శనివారం నిర్వహించిన బాలసభలో విద్యార్థులు జానపద, శాస్త్రీయ నృత్యాలు, ఆంగ్ల సంభాషణలు, కథలు చెప్పడం, పాటలు పాడడం, పొడుపు కథలు చెప్పడం వంటి అంశాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయ సదస్సుకు సిద్ధమవ్వండి

మాట్లాడుతున్న జిల్లా ఇన్‌ఛార్జి సునీల్

లింగాలఘనపురం, న్యూస్‌టుడే: ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ మండల కమిటీల జాతీయ సదస్సుకు నాయకులు, కార్యకర్తలు సిద్ధమవ్వాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌ఛార్జి బోడ సునీల్ కోరారు. స్థానిక వేడుకల మందిరంలో శనివారం నిర్వహించిన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. సెప్టెంబరు 9న వరంగల్‌లో జరిగే జాతీయ సదస్సును విజయవంతం చేద్దామన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ జిల్లా నాయకులు కిషోర్, ఎంఎల్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీహరి, నాయకులు సోమరాజు, యాదగిరి, ఉపేందర్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

పచ్చదనం సంరక్షణలో హెచ్‌ఎండీఏకు అవార్డు

ఖైరతాబాద్, న్యూస్‌టుడే : జాతీయ రహదారుల పొడవునా మొక్కలు నాటి సంరక్షణకు విశేష కృషి చేసిన సంస్థలకు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ గ్రీన్ హైవే ఎక్సలెన్స్ అవార్డులు-2026 ప్రకటించింది. హెచ్‌ఎండీఏను కూడా అవార్డు వరించింది. మీడియన్ ప్లాంటేషన్‌లో హైదరాబాద్ అవుటర్ రింగ్ రోడ్డు, వరంగల్ పీఐయూ పరిధిలోని హైదరాబాద్-యాదగిరి (ఎన్‌హెచ్-163) రహదారిలో హెచ్‌ఎండీఏ అర్బన్ ఫారెస్ట్రీ పెంచిన పచ్చదనానికి గాను ప్రథమ బహుమతి వరించింది.

3న సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్ ఎంపికలు

జనగామ అర్బన్, న్యూస్‌టుడే: భారత ప్రభుత్వం నిర్వహించనున్న ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్‌కు సంబంధించిన జిల్లా స్థాయి సివిల్ సర్వీసెస్ ఎంపికలను ఈనెల 3న నిర్వహించనున్నట్లు జిల్లా యువజన, క్రీడల అధికారి ఎన్.ఎల్.నరసింహరావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న జిల్లాకు చెందిన ఉద్యోగులు, తమ సర్వీస్ సర్టిఫికెట్‌తో పాటు ఇటీవలి గుర్తింపు కార్డుతో 3న కలెక్టరేట్‌లోని జిల్లా యువజన క్రీడల శాఖ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు హాజరుకావాలని సూచించారు. ఇందులో ఎంపికైనవారు రాష్ట్రస్థాయిలో పాల్గొంటారని పేర్కొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి

మాట్లాడుతున్న ప్రతినిధులు

జఫర్‌గఢ్, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మెరుగైన వసతులతోపాటు ఉన్నత స్థాయిలో రాణించేందుకు తమ సంస్థలు కృషి చేస్తున్నాయని సుప్రో కంపెనీ ప్రతినిధులు తెలిపారు. మండలంలోని ఉప్పుగల్లులో ఇరా గురుకుల్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాలలో రూ.7 లక్షల వ్యయంతో సుప్రో కంపెనీ చేపడుతున్న కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక డైనింగ్ హాల్‌ను ఆధునిక హంగులతో నిర్మించారు. ఈ భవనాన్ని కంపెనీ ప్రతినిధులు సంతోశ్‌జగ్దని, సురేశ్‌రోండా, సుబ్బారెడ్డి, విజయ్‌కుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సాయికుమారి, ఫర్హత్ కౌసర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బకాయిలు చెల్లించాలని డిమాండ్

జనగామ టౌన్, న్యూస్‌టుడే: ధాన్యం రవాణా బకాయిలను వెంటనే చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి భూక్య చందూనాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యాసంగి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ధాన్యం తరలించిన ట్రాక్టర్ల యజమానులకు ఇంతవరకు బకాయిలు చెల్లించడం లేదన్నారు.

దోమల నివారణకు చర్యలు అవసరం

జనగామ టౌన్, న్యూస్‌టుడే: పట్టణంలో దోమల వ్యాప్తి పెరిగిందని, నివారణ చర్యలు తీసుకోవాలని మూడో వార్డు కౌన్సిలర్ బూడిద జ్యోతి శనివారం మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. జనగామ పట్టణానికి దిగువ భాగాన మూడో వార్డు ఉందని, పలు వార్డుల నుంచి పెద్ద ఎత్తున మురుగునీరు ఈ ప్రాంతం గుండా ప్రవహిస్తోందని చెప్పారు. వెంటనే మూడో వార్డులో ప్రత్యేకంగా దోమల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

జనగామ అర్బన్, న్యూస్‌టుడే: తెలంగాణ మైనారిటీస్ స్టడీ సర్కిల్ అండర్ కెరీర్ కౌన్సిలింగ్ సెంటర్, మైనారిటీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన రాష్ట్రంలోని మైనారిటీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నందున జిల్లాలోని మైనారిటీ అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి ఎస్.మురళీధర్‌రావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. సెప్టెంబరు 1 నుంచి 14వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 15న తరగతులు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. వంద సీట్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విద్యార్హతల ధ్రువపత్రాలు, ఆధార్‌కార్డు, ఒక పాస్‌పోర్టు సైజ్ ఫొటోతో హైదరాబాద్ నాంపల్లిలోని తెలంగాణ మైనారిటీ స్టడీ సర్కిల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. మరిన్ని వివరాలకు 040-3236112, 90590 50062 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

పాడి ఉత్పత్తులు పెంచాలి

వివరాలు సేకరిస్తున్న డీడీ గోపాల్‌సింగ్

లింగాలఘనపురం, న్యూస్‌టుడే: రైతులకు విజయ పాల ఉత్పత్తిదారుల సహకారం సంఘం అందించే ప్రయోజనాలను వివరించి పశు సంపదను, పాడి ఉత్పత్తిని తద్వారా శీతలీకరణ కేంద్రాల్లో పాల సేకరణ సామర్థ్యం పెంపొందించాలని జనగామ పాల శీతలీకరణ కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ గోపాల్‌సింగ్ కోరారు. లింగాలఘనపురం పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం భవనంలో సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులతో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. బ్యాంకుల నుంచి రుణాలు తీసుకుని పాడి పశువులను కొనుగోలు చేయించాలని అధ్యక్షులకు వివరించారు. స్థానిక తెలంగాణ గ్రామీణ బ్యాంకు నుంచి రుణాలు ఇచ్చేందుకు మేనేజరు సంసిద్ధతలను వ్యక్తం చేసినట్లు తెలిపారు. సమావేశంలో బ్యాంకు ఎఫ్‌వో వెంకట్‌రెడ్డి, బీఎంసీయూ సూపర్‌వైజర్ జయసింహారెడ్డి, పాల కేంద్రం అధ్యక్షుడు తిరుమలయ్య, దయాకర్‌రెడ్డి, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 8008001791
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 8008014568

(c) eenadu